


గ్రామ స్వరాజ్య

మాసపత్రిక

ఎడిటర్ : భైరపనేని సూర్యనారాయణ

సంపుటి : 2 సంచిక : 7 మే, 2005 పేజీలు : 20 వెల : 6/-

లోపలి పేజీలలో...

వచ్చే సంచికలో నాగార్జున ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్ష పదవినుంచి డా॥ కొండబోలు బసవపున్నయ్యను తొలగించవలసినది వ్యాసం









రావణ కాష్టంలా మారిన మిర్చి రైతులగోడు




Publishers :

Byrapaneni Suryanarayana

THE RURAL PEOPLES FEDERATION OF INDIA
Andhra Pradesh Branch
Perecherla - 522 009.
Guntur (Dist.)

భారత గ్రామీణ సాంఘిక, ఆర్థిక అభివృద్ధికి కృషిచేయనున్న
గ్రామ స్వరాజ్య మాసపత్రిక అభివృద్ధిని కాంక్షిస్తూ...
ఎడిటర్ శ్రీ బైరపనేని సూర్యనారాయణ గారికి మా అభినందనలు.

మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు శ్రీ పార్థివనామ సంవత్సర శుభాకాంక్షలు



(O) 2290369

శ్రీ వెంకటేశ్వర క్రషర్స్

ఎన్.ఆర్.టి. బైపాస్ రోడ్, పేరేచర్ల

1 1/2 మెటల్, 3/4", 1/2", చిప్స్
బేబి చిప్స్, డస్ట్, గ్రావెలు సప్లయి చేయబడును.


కొసరాజు లక్ష్మయ్య
సెల్ : 9440538928

సంపాదకీయం

రావణకాష్ఠంలా మారిన మిర్చి రైతుల గోడు

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించలేని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది రైతులు అనేకచోట్ల మిర్చిపంటను తగులబెట్టి తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేస్తారు. గతంలో ప్రతిపక్షస్థానంలో వున్న ఇప్పటి అధికార పార్టీ తాము అధికారంలోనికి వస్తే గిట్టుబాటు ధరలు కల్పిస్తామని నమ్మించి, అధికారము చేతికి అందినవేళ మేము ఖజానాను రక్షించే దానికి కాపలాదారులమే తప్ప, మిర్చి పంటనంతయునూ కొనలేమని బహిరంగ ప్రకటన చేయటం రైతుమెడపై గొడ్డలిపెట్టు చర్యే! ఈ విధమైన ప్రకటన పరోక్షంగా వ్యాపారస్థుల కొమ్ముకాచేవిధంగా భావించ వలసి వస్తున్నది. అసలు ప్రకటన చేయకపోయినా రైతులకు లాభమే. కానీ బహిరంగ ప్రకటన చేయటం రైతులకు కీడుచేసే చర్యే! దానిలో సందేహ మేమీలేదు.

రాష్ట్రంలో మిర్చి సంక్షోభం మరింత ముదిరింది. ఎక్కడ చూచినా రాష్ట్ర రోజూ నిరసనలు తెలియజేయటమే. పెరిగిన విస్తీర్ణము, అధికోత్పత్తి



ఈ ఏడాదిమిర్చి సంక్షోభానికి దారి తీసింది. అధికార లెక్కల ప్రకారం 2002 - 2003లో 2.63 లక్షల హెక్టార్లలో, 2003-2004లో 2.38 లక్షల హెక్టార్లలో, 2004 - 2005 లో 2.64 లక్షల హెక్టార్లలో మిర్చి పంటవేశారు. 2003 - 2004వ సంవత్సరములో 2 లక్షల 38 వేల హెక్టార్ల మిర్చిపంట వేయగా 5 లక్షల 75 వేల మెట్రిక్ టన్నుల పంట దిగుబడివచ్చింది. ఎకరాకు సగటున 10 నుంచి 15 క్వింటాళ్ళ దిగుబడి లభించింది. 2004 - 2005 లో 2 లక్షల 64 వేల హెక్టార్లలో మిర్చి పంట వేయగా 6 లక్షల 73 వేల మెట్రిక్ టన్నుల మిర్చి దిగుబడి వచ్చింది. సగటు దిగుబడి ఎకరాకు 20 నుంచి 25 క్వింటాళ్ళ దిగుబడి లభించింది.

రైతుచేసిన పాపం ఏమిటంటే మిర్చి ఎకరాకు గత సంవత్సరము కంటే అధిక దిగుబడి రావటం. పంట



పండటం. ఈ నింద రైతుపై మోపి దళారీలు రైతును మోసం చేయటం ఈ ఏడాది వ్యాపారులు యిచ్చిన మొదలు ధర 20 రూపాయలు. ఏదైనా చిల్లర కొట్టుకెళ్ళి చూస్తే అదే నాణ్యతగల మిర్చిని వినియోగదారుడు కొనుగోలు చేస్తే కిలో మిర్చిధర 35 రూపాయలు. మిర్చిధరలో రైతుధరకు - వినియోగదారుడు కొనేధరకు మధ్య తేడా కిలోకు 15 రూపాయలు. అంటే రైతుకు వినియోగదారుడికి మధ్య ప్రతి క్వింటాలుకు 1500 రూపాయలు మధ్యవర్తులకు పోతోంది.

రైతు ఎకరా మిర్చి పండించడానికి షుమారు 25 వేల రూపాయలు ఖర్చుపెట్టి పండించితే లాభము వస్తుందా రాదా అనే పరిస్థితి. కానీ ఈ మధ్యవర్తి రెండు వేల రూపాయలు చొప్పున కొని క్వింటాలుకు 1500 రూపాయలు లాభిస్తున్నాడు. అదే తాలుమిరప కాయలు 800 రూ.లు లేక 900 రూ.లకు కొని, మర ఆడించి రంగువేసి కారంప్యాకెట్టు తయారుచేసి కిలో 1కి 56 రూపాయలు చొ॥న అమ్ముచూ కిలో 1కి 36 రూపాయలు లాభము సంపాదించుచున్నాడు ఈ మధ్యవర్తి వ్యవస్థలో.

మార్క్‌ఫెడ్ గత ఏడాది క్వింటాలుకు 2700 రూపాయలు చెల్లించింది. ఒక్కో రైతుకుటుంబం నుంచి 20 క్వింటాళ్ళ మిర్చిని కొనుగోలుచేసింది. అదే మార్క్‌ఫెడ్ ఈ ఏడాది ధరను 2300 రూపాయలకు కుదించివేసింది. ఒక్కో కుటుంబం నుంచి 10 క్వింటాళ్ళ మిర్చి మాత్రమే కొనుగోలుచేయాలని పరిమితి విధించింది. అంటే యిది ప్రభుత్వ విధానమా లేక మార్క్‌ఫెడ్ నిర్ణయమా ?

మిర్చికి బోర్డులేకపోయినా మిర్చి స్పైసెస్ బోర్డు పరిధిలోకి వస్తుంది. పొగాకు, కాఫీ వంటి వాణిజ్యపంటలకు ప్రత్యేక బోర్డులున్నాయి. కానీ మిర్చికి బోర్డులేదు. ప్రజలకు హానిచేసే పొగాకు ఉత్పత్తికి సైతం వివిధ సందర్భాలలో కనీసమద్దతు ధరను నిర్ణయించారు. మిర్చికి కనీస మద్దతు ధరను ఎందుకు నిర్ణయించరు ?

(మిగతా 4వ పేజీలో)

కనీస మద్దతు ధరకాదు - గిట్టుబాటు ధరలు కల్పించాలి

ఆదర్శ రైతు అభిప్రాయము

గొరిపర్తి నరసింహరాజు యాదవ్, B.A., L.L.B.,
చౌధురి చరణ్‌సింగ్ క్రిషక్ శిరోమణి సమ్మాన్



23-12-1902   29-5-1987


అన్నం పరబ్రహ్మస్వరూపం. అందుచే అన్నదానాన్ని మించిన దానం మరొకటి లేదని ప్రతీతి. కవులు కవిత్వాలు వ్రాయక పోయినా, నాట్యకారులు నాట్యం చేయకపోయినా, సంగీతకారులు సంగీతం ఆలపించకపోయినా - ఆటలు ఆడేవారు ఆడకపోయినా ఈ ప్రపంచం మనుగడ ఆగదు. కాని రైతు రెక్కాడితేనే ఈ లోకంలో ఏ జీవికైనా డొక్కాడుతుంది. అందుకే ఉత్తమం వ్యవసాయం. మధ్యమం వ్యాపారం - అధమం సేవకావృత్తి అంటే ఉద్యోగమని - అదవమాదమం యాచక వృత్తి అని పెద్దలు నిర్వచించారు. The most honest profession on the earth is Agriculture. Without agriculture there is no culture at all on the earth. Any culture in the world that flows is only from agriculture అని శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ అన్నారు. I know there is only one culture on the earth that is agriculture అని శ్రీ వల్లభ భాయిపటేల్ అన్నారు.

వ్యవసాయ ఆదాయం నికరాదాయం కాదు. అది ప్రతి సంవత్సరము అనేక ఆటుపోటులకు లోనౌతు ఉంటుంది. అధిక వర్షాలు లేక వర్షాభావం చేత కరువు కాటకాలు, పురుగులు, తెగుళ్లు, గాలివానలు, వగైరా అనేక ఆటుపోటులకు లోనౌతూ ఉంటుంది. వ్యవసాయానికి కనీస మద్దతు ధరలు కాదు కావాల్సింది. వ్యవసాయానికి గిట్టుబాటు ధరలు ముఖ్యం - వ్యవసాయం బాగుంటేనే గ్రామీణాభివృద్ధి జరుగుతుంది. గ్రామీణాభివృద్ధి జరిగితేనే ఈ ప్రపంచంలో ఏ దేశమైన సర్వత్రా అభివృద్ధి చెందుతుంది. అందువలన ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు వ్యవసాయానికి అయ్యే ఖర్చులు పరిగణనలోనికి తీసుకొని వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వాల మీదున్నది. కాని అది మచ్చుకు కూడా జరుగకపోవడమే ఈ దరిద్రానికి ముఖ్యకారణం. కడుపుకు అన్నం పెడితే కాళ్లు చేతులు, ముక్కు నోరు, కళ్లు, పన్నులు, నాలుక,

---

(3వ పేజీ తరువాయి) దేశవ్యాప్తంగా పండిన మిర్చిలో 90 శాతం దేశంలోపలే వినియోగమవుతుంది. 10 శాతం మిర్చి మాత్రమే విదేశాలకు ఎగుమతి అవుతున్నది. మిర్చిని మనం దిగుమతి చేసుకోవటం లేదు. విదేశాల ధరతోనూ, నాణ్యతలోనూ పోటీపడి మిర్చి ఎగుమతులను పెంచేదిశగా విధానాలు రూపుదిద్దుకోవాలి.

తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఉత్పాదకతను నాణ్యంగా సాధించే దిశగా రైతులందరినీ ప్రోత్సాహపరిచే పటిష్టమైన విస్తరణ యంత్రాంగాన్ని ఏర్పాటుచేయాలి. మిర్చి హార్టికల్చర్ శాఖలోకొస్తుంది. ఆ శాఖలో విస్తరణ సిబ్బంది చాలినంతమంది లేరు.



మార్క్‌ఫెడ్ అధికారిని తోసివేస్తున్న రైతులు

మార్క్‌ఫెడ్ 1993-1994లో 8,747 మెట్రిక్ టన్నులు మిర్చి 13.12 కోట్ల రూపాయలతో కొని 8.81 కోట్ల నష్టం వచ్చిందని చూపింది. 1997-1998లో 9,666 మెు॥లు మిర్చి 21.46 కోట్ల రూ.తో కొనగా 6.39 కోట్లు నష్టం చూపింది. 1999-200లో 8,864 మె.ట. మిర్చి 26.87 కోట్ల రూ.తో కొని 18.76 కోట్లు, 2003- 2004 లో 29,876 మె.ట. మిర్చి 90 కోట్ల రూ.తో కొని 50 కోట్లు నష్టం చూపింది. రైతు ఆరోపించేది ఈ కొన్న మిర్చి తాలుకాయలు, వ్యాపారస్థుల వద్ద తాలుకాయలు కొని మంచికాయలుగా సృష్టించారు. దానివల్ల మార్క్‌ఫెడ్‌కు నష్టం వచ్చిందని



మార్క్‌ఫెడ్ అధికారులతో రైతుల ఘర్షణ

ఆరోపణ. అయినా రాష్ట్ర బడ్జెట్టు 30 వేల కోట్లలో ఈ 50 కోట్ల నష్టం ఎన్నోశాతం ?

కోల్డ్‌స్టోరేజీల విషయానికి వస్తే ఈ ఏడాది తాజా సరుకు కూడా రావటంతో కోల్డ్‌స్టోరేజీలకు విపరీత గిరాకీ ఏర్పడింది. గత సంవత్సరము 70 రూపాయలు అద్దె వున్నది. ఈ సంవత్సరము అనేక షరతులతో 130 రూపాయలు వసూలు చేస్తున్నారు. స్టాండర్డ్ కోల్డ్ స్టోరేజీలలో యిప్పటికీ 70 రూపాయలే. దళారీ కోల్డ్‌స్టోరేజీలలో సరుకు లేకుండా సరుకువున్నట్లు రికార్డు సృష్టించే కోల్డ్‌స్టోరేజీలలో 130 రూపాయలు. అవసరమైతే కోల్డ్‌స్టోరేజి పరశురామప్రీతి. ఈ పరిస్థితులలో రామరాజ్యంగా పేరెన్నికగన్న భారతదేశములోని రైతులను తపోనిష్టుడైన రావణాసురుడు కాపాడవల్సిందే. ఈ పరిస్థితులలో రైతులను ఆదుకోలేకపోవటం ప్రభుత్వ దివాలాకోరు తనమే. అసమర్థతే.

- ఎడిటర్

నవనాడులు, గుండె అన్నీ పనిచేస్తవి. కడుపును ఎండగడితే అన్ని అవయవాలు నీరసించి కృషించి నట్లు వ్యవసాయం దిగజారితే అన్ని వృత్తులు - అన్ని వ్యాపారాలు, సకల ప్రాణులు సర్వనాశనం పొందుతాయి. వ్యవసాయం బాగుంటే అన్నీ బాగుంటవి. దేశానికి వెన్నెముక రైతే రాజ్యమేలాలి. పల్లెటూళ్లు పట్టుకొమ్మలు. రైతు లేకపోతే దేశమే లేదు అని గొప్పలు చెబుతున్నారే రైతుకు ఆదాయం పన్నులేదు. రైతులు చెల్లించే భూమిశిస్తు, నీటి తీరువా, డ్రైనేజి సెస్సు, మార్కెట్ యార్డు సెస్సు - ఇవి తప్ప వారికి వేరే పన్నులు లేవు. ఈ పన్నులన్నీ కలిపితే ఈ ప్రభుత్వాలు రైతుల శ్రేయస్సుకోసం ఖర్చు పెట్టే దబ్బుకు వడ్డీ కూడా రావడం లేదు. అంటే ఈ ప్రభుత్వాలు నదులకు ఆనకట్ట కట్టి, చెరువులు త్రవ్వించి, చెక్‌డామ్‌లు నిర్మించి, కాలువలు త్రవ్వి రైతులకు నీరిస్తున్నారు. కరెంటుకు, ఎరువులకు, వ్యవసాయ పరికరాలకు సబ్సిడీలు యిస్తున్నారు. గ్రామీణాభివృద్ధికి ఎంతో డబ్బు ఖర్చుపెడుతున్నారు. ఆ విధంగా రైతుల శ్రేయస్సుకు ప్రభుత్వాలు ఖర్చుపెడుతున్న డబ్బుకు రైతులు కట్టే పన్నులు శిస్తులు కలిపితే కనీసం వడ్డీకూడా చాలడం లేదు. ఎంతకాలం రైతులను ఋణంగా పెంచాలి అని మేధావులు ప్రశ్నిస్తున్నారు. రైతులకు కనీసం ఆదాయ పన్నుకూడా లేదంటున్నారు.

రైతులు చెల్లిస్తున్న భూమిశిస్తు, నీటి తీరువా, డ్రైనేజి సెస్సు, మెయింటెనెన్సు సెస్సు, మార్కెట్టు యార్డు సెస్సు పరిగణనలోనికి తీసు కుంటున్నారుగాని రైతులు పండించే పంటల నుండి ఎన్ని రకాల ఆదా యాలు వస్తున్నవో లెక్కచెప్పడం లేదు. ఈ దేశంలో ఎన్నో వందల రకాల పంటలున్నవి. దానిలో ఒక పంట నుండి ఎన్ని రకాల ఆదా యాలు ప్రభుత్వాలకు వస్తున్నవో చూడండి. ఉదాహరణకు చెఱకు, చెఱకు మీద ముందు చెప్పిన భూమి శిస్తు, నీటి తీరువా, డ్రైనేజి సెస్సు, మార్కెట్టు యార్డు సెస్సు, మెయింటె నెన్సు పన్ను, మార్కెటు యార్డు పన్నుగాకుండా షుగర్‌కేన్ సెస్సు, పంచదార మీద పన్ను, పంచదారతో తయారుచేసిన శీతల పానీయాలు అనగా గోల్డ్‌స్పాట్, కోకోకోలా, నోవాకోలా, పెప్సీ, మజా, వగైరాల వంటి మీద ఎంత పన్ను వసూలు చేస్తున్నారు. పంచదారతో తయారు చేసిన చాక్లెట్లు, చాక్రిన్‌లు, గ్లూకోజ్, గ్లూకోజ్ బిస్కట్లు, అన్ని రకాల స్వీట్లు రూపం మారినప్పుడల్లా వసూలు చేస్తున్న పన్నులు దీనికి కలపండి. పంచదార తీసుకొని వృథాగా వదులుతున్న మొలాసిస్సు మీద ఎంత పన్ను, మొలాసిస్సు నుండి వస్తున్న డినేచర్డు స్పిరిటు, రెక్టిఫైడు స్పిరిట్, ఆల్కాహాలు వగైరాల మీద ఎన్నివేల కోట్లు వసూలు చేస్తున్నారు. మరల రెక్టిఫైడు స్పిరిటు నుండి తయారు చేస్తున్న బ్రాంది, విస్కీ, సారాయిల మీద ఎన్నివేల కోట్లు వసూలుచేస్తున్నారు. రెక్టిఫైడు స్పిరిటు లేకుండా ఏ మందుగాని, టానిక్కులు గాని నిల్వ వుండవు. వాటిమీద ఎంత పన్నులు వసూలు చేస్తున్నారు. వ్యవసాయం లేకపోతే లారీలు, ట్రాక్టర్లు, ఫ్యాక్టరీలు యితర యిండస్ట్రీలు, వాటిమీద ఆధారపడి పనిచేస్తున్న వారి నుండి వసూలు చేస్తున్న పన్నులు వ్యవసాయానికి వాడుతున్న డీజిలు, పెట్రోలు వగైరాల మీద వసూలుచేస్తున్న పన్నులు దీనికి కలపండి. ఈ ప్రభుత్వాలకు వచ్చే పన్నులో నూటికి 70% వ్యవసాయం, వ్యవసాయ బైప్రాడక్ట్సు మీద వసూలుచేస్తున్న ఈ ప్రభుత్వాలు, రైతుల శ్రేయస్సుకు వారు వసూలు చేస్తున్న 70%లో కనీసం 1% కూడా ఖర్చు పెట్టడం లేదు. ఇప్పుడు చెప్పండి. ఎవరిని ఎవరు ఋణంగా పెంచుతున్నారో, రైతులకు కావలసినది ప్రభుత్వాలు యిచ్చే సబ్సిడీలు, వడ్డీ రాయితీలు, విత్తన రాయితీలు, కరెంటు రాయితీలు వగైరా కాదు. వారు కోరేది వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు.

"రైతులకు విద్యుత్తు ఉచితంగా యివ్వడం న్యాయమా కాదా : కోస్తా జిల్లాలలో కాలువల ద్వారా నీరు వస్తున్నది. తూము తెరచి ఎప్పుడు కావాలంటే ఎంతనీరు కావాలంటే అంత నీరు పంట మొదటి నుండి చివరి దాకా ఏ శ్రమ, ఖర్చు లేకుండా పెట్టుకొని పంటలు పండిస్తున్నారు. కానీ అట్టి సదుపాయం లేని ఎగువ ప్రాంతాల వారు మెట్టరైతులు సుమారు వెయ్యి అడుగులలోతు వరకు బోర్లువేసి నీరు పడకపోతే మరల మరల మార్చి బోర్లువేసి - వాటికయ్యే ఖర్చు భరించి, కరెంటు డిపాజిట్లు కట్టి ఉండీ ఉండని కరెంటుతో నీరు తోడి దానికయ్యే ఖర్చు భరించి ఎంతో ఖర్చు శ్రమకోర్చి పంటలు పండించటానికి వారు పెడుతున్న ఖర్చు ఎంత. ఆ విధంగా వారు పండించిన పంట - ఏ శ్రమా, ఖర్చు లేకుండా తీరప్రాంత రైతులు పండించిన పంట మార్కెట్టులో అమ్మజూపితే, రేటులో ఏమైనా తేడా ఉన్నదా? రైతుల నుండి అనేక రకాలుగా వసూలు చేస్తున్న డబ్బుతో మెట్ట ప్రాంతాల రైతులకు ప్రభుత్వాలు కరెంటు ఫ్రీగా యివ్వడమే న్యాయం. తీరప్రాంత రైతులకు లేని కరెంటు, బోర్ల ఖర్చు మెట్టరైతు ఎందుకు భరించాలి. ప్రభుత్వాలు వ్యవసాయం పంటల నుండి వాటి బై ప్రాడక్ట్సు మీద అనేక పన్నులు వసూలు చేస్తున్నది గనుక ఏవిధమైన ఖర్చు లేకుండా తీరప్రాంత రైతు లకు నీరు యిస్తున్నారో అదేవిధంగా మెట్ట రైతులకు కూడా కావలసిన నీరు ఖర్చులు ప్రభుత్వాలే భరించి వారికి నీరివ్వవలసిన బాధ్యత ప్రభుత్వాలదే. గనుక మెట్ట రైతులకు కరెంటు ఫ్రీగా యివ్వడమే న్యాయం.


రసాయనిక ఎరువులకు రేటు పెంచాలా - తగ్గించాలా: ఎక్కడైనా భూమి పేద కాదు, రైతు పేద. భూమిని సారవంతం చేసే బాధ్యత రైతుది. అన్ని రకాల భూముల్లో అన్ని కాలాలలో పంటలన్నీ సమానంగా పండవు. ఏరకమైన భూమిలో ఏకాలంలో ఏ వాతావరణంలో ఏ పంటవేస్తే అధిక దిగుబడి వస్తుంది అనే అనుభవంతో రైతులు అదను పదునెఱిగి వ్యవసాయం చేస్తే ప్రకృతి కూడా అనుకూ లించితే తప్పక మంచి దిగుబడులు సాధించవచ్చు. ఎక్కడ రసాయనిక ఎరువులు వాడుచున్నామో అచ్చట తప్పక పురుగు మందులు - తెగుళ్ళ మందులు వాడవలసి వస్తున్నవి. ఈ మూడు వాడటం వలన గాలి, నీరు, ఆహారం, ప్రతి జీవిరక్తం - ప్రతి తల్లి పాలు కలుషితం అవుచు న్నాయని శాస్త్రవేత్తలు ఘోషించి చెబుతున్నారు. ఈ రసాయనిక ఎరువులు, పురుగు మందులు, తెగుళ్ళ మందులు, ముందు కాలంలో కూడా ఈ విధంగా వాడితే యుద్ధాలు గాని, కరువు కాటకాలు గాని, భూకంపాలు, సునామిలతో పనిలేదు. మనంతట మనమే మన చేతులతోనే మన గొయ్యి మనమే త్రవ్వుకుంటున్నాము. ఈ తెగుళ్ళ మందులు, పురుగు మందుల అవశేషాలు కాయగూరల మీద, పండ్లు, పువ్వుల మీద ఆహారపదార్థాల మీద వుండుట వలన అవి తిన్న మనలో పునరుత్పత్తి సన్నగిల్లుతుంది. కొద్దికాలంలోనే మగతనం లేకుండా పోతుందని శాస్త్రవేత్తలు ప్రతిరోజూ ఘోషించి చెబుతున్నారు. ఈ స్థితిలో రసాయనిక ఎరువులకు రేటు పెంచితే ఆ ధరలు రైతులకు అందుబాటులో లేక తప్పనిసరి పరిస్థితులలో సేంద్రియ ఎరువుల వాడకం దిశగా మళ్ళుతారని - ఆవిధంగా మళ్లితే భూమి సహజత్వాన్ని కాలుష్యం నుండి మన చుట్టూ వున్న పర్యావరణాన్ని - ముందు తరాల వారిని సంరక్షించుకోవచ్చని శాస్త్రవేత్తల వాదన. అసలే కరువు కాటకాలు - తెగుళ్ళు పురుగుల ఉధృతిలో పంటలు పండక - పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక అలోలక్షణా అని బాధపడుతుంటే రసాయనిక ఎరువులకు ధరలు పెంచితే ఏవిధంగా రసాయనిక ఎరువులు కొనగలము. ఎలా పంటలు పండించ గలం అని రైతులు వాపోవుతున్నారు. ముఖ్యంగా మన ప్రభుత్వాలు పంటలకు కనీసమద్దతు ధరలని రైతులను కొల్లగొట్టుచున్నవి. రైతులకు కావలసింది కనీస మద్దతు ధరలు కాదు. గిట్టుబాటు ధరలు కల్పించాలి.

షుమారు 20 సంవత్సరాలకు పూర్వం 1) ఈ అబ్బాయి మంచి యింజనీరు 2) ఈ అబ్బాయి మంచి క్వాలిఫైడు డాక్టరు 3) ఈ అబ్బాయి 10 యకరాల ఆసామి. ఈ ముగ్గురిలో ఎవరికి పిల్లనిస్తావంటే 10 యకరాల రైతే మెరుగని భావించేవారు. మరి నేడు 100 ఎకరాల రైతుకు పిల్లనిస్తావా లేక ఫలానా ఆఫీసులో అతి చిన్న ఉద్యోగం చేస్తున్న వాడికి పిల్లనిస్తావా అని అడిగితే ఈ అతిచిన్న ఉద్యోగి 100 యకరాల రైతుకన్నా మేలు కనుక చిన్న ఉద్యోగికే పిల్లనిస్తామంటున్నారు.

గతంలో ఎమ్.ఎల్.ఎ. నెల జీతం 150 రూపాయలు. యిప్పుడు 200 రెట్లు పెరిగింది. 1970తో పోల్చితే పెట్రోలు, డీజలు, ఇనుము, ఉద్యోగుల జీతాలు, టేకు కలప వగైరాలు 100 రెట్లుకు పైగా పెరిగినవి. మరి రైతులు పండించిన పంటలకు మాత్రం రెండు లేక మూడు రెట్లు మాత్రమే ధరలు పెరిగితే రైతులు ఏవిధంగా బ్రతక గలరు. అధికారులు, నాయకులు అనేవారికి ఈ తారతమ్యం కనపడుట లేదా అని ప్రశ్నించుచున్నాను.


★ ★ ★

మిర్చి రైతుల ఎదురుతెన్నులు - మార్క్‌ఫెడ్ తీరు



ధరఖాస్తులకోసం పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తున్న రైతులు

గుంటూరులోని జె.కె.సి. కాలేజీ ఆవరణలో ఏప్రిల్ 4వ తేదీన మిర్చి కొనుగోలుకు మార్క్‌ఫెడ్ ధరఖాస్తులు ఇచ్చే సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యుడు డాక్టర్ యలమంచిలి శివాజీ జిల్లా కలెక్టరు జయలక్ష్మిని కలసి జిల్లాలో మిర్చికొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచాలని కోరారు.



రైతు సమస్యలను కలెక్టర్ జయలక్ష్మికి వివరిస్తున్న డా॥ శివాజి

ధరఖాస్తులు కౌంటర్ వద్దకు వచ్చిన కలెక్టరుతో శివాజీ మాట్లాడుతూ రైతులను గుంటూరు పిలిపించే బదులు ఇదే దరఖాస్తులను పత్రికలలో నమూనాను ప్రకటించి ఎమ్మార్వోలకు అందజేయాలని సూచించినట్లయితే బాగుండేదని, యిక ముందు ఆవిధంగా చేస్తే ఏర్పాటుచేయాలని కోరారు. మిర్చి ధర 3000 రూ.లు లేకపోతే రైతు నష్టపోతాడని చెప్పారు. కౌలురైతులు కలెక్టరు జయలక్ష్మిని కలసి మార్క్‌ఫెడ్ ద్వారా కౌలురైతుల మిర్చిని కొనుగోలు చేయమని అధికారులు చెబుతున్నారని, తమకు కూడా దరఖాస్తుఫారాలు ఇచ్చే ఏర్పాటు చేయాలని కోరారు. అధిక కౌలును చెల్లించి మిర్చిని పండించామన్నారు.

మార్క్‌ఫెడ్ ద్వారా మిర్చి కొనుగోళ్లలో పేదరైతులకు, కౌలు రైతులకు న్యాయం చేస్తామని కలెక్టర్ జయలక్ష్మి హామీ యిచ్చారు. జయలక్ష్మి




రైతులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మిర్చి రైతులకు గిట్టుబాటు ధరకల్పించటం కోసం మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించినట్లు తెలిపారు. పేదరైతులకు అన్యాయం జరగకుండా అధికార యంత్రాంగం ద్వారా అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. నిజమైన రైతులకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో గుంటూరులో ధరఖాస్తుల పంపిణీని చేపట్టామన్నారు. అధికార యంత్రాంగం మిర్చివేసిన రైతుల జాబితాలను రెండు నెలల క్రితమే తయారుచేసిందన్నారు. దానిప్రకారం మార్క్‌ఫెడ్‌లో మిర్చి అమ్మాలని దరఖాస్తుచేసిన రైతుల జాబితాలను పరిశీలించి టోకెన్లు పంపిణీచేస్తామన్నారు.

అద్దంకి శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి మాట్లాడుతూ మిర్చిరైతుకి గిట్టుబాటు ధర 2300 రూపాయలుగా నిర్ణయించడం దారుణమని, కనీసగిట్టుబాటు ధర 3000 రూపాయలుగా నిర్ణయించాలని కోరారు. వరంగల్ మిర్చియార్డుకు, గుంటూరు మిర్చి యార్డుకు నిబంధనలలో చాలా తేడా వున్నదని, జిల్లాకు జిల్లాకు నిబంధనలు మారటం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం రైతులపట్ల వారి సమస్యల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించాల్సి ఉందన్నారు. దళారులను, బ్రోకర్లను, కమీషను వ్యాపారులను అరికట్టాలనే ధ్యేయంతో రైతులను ఇబ్బంది పెట్టకూడదన్నారు.

పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మిర్చి కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి న్యాయం జరిగేలా కనిపించడం లేదన్నారు. మార్క్‌ఫెడ్‌ను వెంటనే రంగంలోనికి దించి, క్వింటాల్ ధర 3000 రూపాయలుగా నిర్ణయించాలని పేర్కొన్నారు. 10 క్వింటాళ్ళు మాత్రమే కొనుగోలు చేస్తామనే నిబంధన సవరించాలని కోరారు. మాజీ మంత్రివర్యులు డాక్టర్ మాకినేని పెదరత్తయ్య మాట్లాడుతూ అధికారులు మిర్చివేసిన రైతుల జాబితాలను సేకరించారు. జాబితాలో పేరుంటే రైతులకు టోకెన్లు ఇవ్వాల్సిందేనని పట్టుబట్టారు. ప్రభుత్వం మిర్చి రైతులను ముదుకోకుండా ఏదో ఒకవిధంగా తప్పించుకో చూస్తున్నదని ఆగ్రహించారు.

నర్సరావుపేట ఆర్.డి.ఒ. కార్యాలయం ముందు అఖిల పక్షం ఆధ్వర్యమున ఏప్రిల్ 5వ తేదీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా



మిర్చిని దగ్ధంచేస్తూ పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, గత ఏడాది 2700 రూపాయలకు మిర్చికొనుగోలు చేసారని, ఈ ఏడాది ధర తగ్గించడంతోపాటు మార్క్‌ఫెడ్ ఆలస్యంగా మార్కెట్‌లోనికి వచ్చి బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. పెట్టుబడులు పెరిగిన నేపధ్యంలో మిర్చి క్వింటాలు 3000 రూపాయలకు కొనుగోలు చేయాలనికోరారు. కౌలు రైతువద్ద నుంచి కూడా మిర్చిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు

కల్పించటములో పాలకులు వెనుకాడడం శోచనీయమన్నారు. ఒక్కొక్క రైతువద్ద 20 క్వింటాళ్ళ మిర్చిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.


మిర్చిరైతుల ప్రయోజనాలను కాపాడటానికి ఉమ్మడి పోరాటం చేయాలని వామపక్ష పార్టీలు నిర్ణయించాయి. రైతులకు గిట్టుబాటు ధరలు



వామపక్ష సమావేశంలో ప్రసంగిస్తున్న ముప్పాళ్ళ నాగేశ్వరరావు

కల్పించడంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని వామపక్ష నాయకులు ధ్వజమెత్తారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సిపియం నాయకులు పి. నరసింహారావు, ఎం.ఎల్. నాయకుడు సింహాద్రి లక్ష్మీరెడ్డిల అధ్వర్యంలో వామపక్ష ప్రతినిధి బృందం జెకెసి కాలేజీలోని ధరఖాస్తు కౌంటర్‌వద్దకు వచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రం ముందుకు రాకపోయినా మిర్చిని కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చిందని, నాఫెడ్ ముందుకు రాలేదని మార్క్‌ఫెడ్ మిర్చిని కొనుగోలు చేయడంలో జాప్యంచేసిందని, గత సంవత్సరము కంటే రేటు పెంచకపోగా తగ్గించటము రైతుల ప్రయోజనాలను ఏవిధంగా



రావిపాడు గ్రామంలో మిర్చిరైతుల రాస్తారోకో

కాపాడుతుందని ముప్పాళ్ళ నాగేశ్వరరావు గారు అన్నారు. పి. నరసింహారావు మాట్లాడుతూ అధికారపార్టీ నాయకులు ముఖ్యమంత్రి, మంత్రులపైన మార్క్‌ఫెడ్ రేటును క్వింటాలు 3000 రూపాయలకు పెంచాలని ఒత్తిడి తేవాలని కోరారు. లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ ఒక్కో రైతువద్ద నుంచి 20 క్వింటాళ్ళు మిర్చి కొనుగోలు చేసేవరకు ప్రభుత్వంపై పోరాడాలన్నారు.

డి.ఆర్.డి.ఎ. పిడి చల్లా విజయమోహన్‌తో వామపక్ష నాయకులు చర్చలు జరిపారు. పట్టాదారు పాసుపుస్తకం భార్య పేరుతో ఉంటే భర్తకు,



జొన్నలగడ్డ గ్రామంలో మిర్చిని తగులబెడుతున్న రైతులు

తండ్రిపేరుతో వుంటే కుమారునికి దరఖాస్తు యివ్వాలని కోరారు. దేవాదాయ భూములకు కౌలురశీదులుంటే దరఖాస్తు యివ్వాలని పట్టుబట్టారు. నిజమైన రైతులు నష్టపోకుండా నిబంధనలు సరళతరం చేయాలని వామపక్ష నాయకులు విజయ్‌మోహన్‌ను కోరారు.

పి.డి. విజయ్‌మోహన్‌తో చర్చలు జరిపినవారిలో ముప్పాళ్ళ నాగేశ్వరరావు, నరిశెట్టి గురవయ్య, పి. నరసింహారావు, ధనేకుల గణపతి, లక్ష్మీరెడ్డి, ఎస్. ఆదినారాయణ, కె. బాలకృష్ణ, సిద్ధా సత్యనారాయణ, పోపూరి రామారావు, జి. సురేష్, కొల్లి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిర్చిబోర్డును ఏర్పాటుచేయాలి :

మిర్చిరైతాంగ సమస్యల పరిష్కారానికి మిర్చిబోర్డును ఏర్పాటు చేయాలని రాష్ట్ర మిర్చిరైతుల సంక్షేమ సంఘం కార్యదర్శి ముప్పాళ్ళ



నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. మాచర్లలో ఆయన మాట్లాడుతూ గుంటూరు కేంద్రంగా మిర్చిబోర్డును ఏర్పాటుచేసి ఎగుమతుల ప్రోత్సాహం, మిర్చి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటుకు కృషిచేయాలన్నారు. పురుగుమందుల అవశేషంలేని మిర్చిపంటల ఉత్పత్తికి రైతాంగాన్ని చైతన్యపరచి, అమెరికా యూరప్ దేశాలకు ఎగుమతిచేసిన విదేశీ ద్రవ్య నిల్వలు పెంచుకోవడం ద్వారా వాణిజ్యపంట అయిన మిర్చిపంటను కాపాడాలన్నారు కనీస మద్దతుధర జాబితాలో మిర్చిని చేర్చాలని కోరారు. ప్రతి సంవత్సరము




రెడ్డిగూడెంలో మిర్చిరైతుల రాస్తారోకో




వేన్నాదేవిలో మిర్చిరైతుల రాస్తారోకో

పడిపోతున్న మిర్చిధరను స్థిరీకరించే ప్రయత్నం వలన ప్రయోజనం వుండదన్నారు. కారం, కలర్, ద్రావణం తదితర మిర్చి ఆధారిత పరిశ్రమల ప్రోత్సాహం అవసరం అన్నారు. నిబంధనలను సడలించి మార్క్‌ఫెడ్ తరహాలో నాఫెడ్ చేత మిర్చి కొనుగోలు చేసేవిధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గతంలో ఒక్కొక్క రైతునుండి 20 క్వింటాళ్ళ మిర్చిని క్వింటా రూ. 2700ల చొప్పున కొని, ప్రస్తుతం ఒక్కొక్క రైతువద్ద 10 క్వింటాళ్ళ



ఫణిదెం గ్రామంలో మిర్చిరైతుల రాస్తారోకో

ను షరతుగా పెట్టి క్వింటాకు రూ. 2300 లు ధర ప్రకటించడం వలన రైతాంగం తీవ్ర నిరాశకు గురైనదని అన్నారు.




పెదకూరపాడు బస్టాండ్ సెంటర్లో మిర్చిధర పెంచాలని ధర్నా చేస్తున్న రైతులు

రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేక విలవిల లాడుతున్న మిర్చిరైతులు ఈ రాష్ట్రంలో ఇక ధరరాదని నిర్ణయించుకొని, మహారాష్ట్రలోని నాగపూర్ మార్కెట్పై ఆశలు పెంచుకున్నారు. పల్నాడు ప్రాంతం రైతులు కొందరు మిర్చి నిల్వలను నాగపూర్లో అమ్మేందుకు తీసుకెళ్ళారు. అన్ని ఖర్చులుపోను నాగపూర్లో గుంటూరు కంటే క్వింటాలుకు 300 రూపాయలు అధికంగా వస్తుండటంతో కనీసం ఆ స్వల్ప లాభమైనా





రెడ్డిగూడెం వద్ద రాష్ట్ర రహదారిపై ..



గుంటూరు సమీపంలో జాతీయ రహదారిపై రైతుల ఆందోళన

దక్కుతుందికదా అని రైతన్నలు ఆశపడుతున్నారు. ఈ ఏడాది మిర్చి దిగుబడులు ఆశాజనకంగా ఉండటంతో కనీస మద్దతుధర ఉన్నా తమకష్టాలు కడలేరుతాయనుకున్న అన్నదాత రైతు కళ్ళల్లో కారంచల్లినట్లుగా ధరలు మరింత క్షీణించాయి. గుంటూరు యార్డులో క్వింటాల్ధర 2000 రూపాయలలోపే ఉండడంతో రైతులకు పెట్టుబడులు దక్కడమే కష్టంగా వుంది. ముఖ్యంగా పల్నాడు రైతులు మిర్చి అమ్ముకోవాలంటే మూడుసార్లు జిల్లా కేంద్రానికి రావాల్సి ఉండటంతో మార్క్ఫెడ్ నిర్ణయంతో రైతులు పూర్తిగా నీరుగారిపోయారు. మిర్చి అమ్మిన తరువాత కూడా సొమ్ముకోసం నెలల తరబడి నిరీక్షించాల్సి వస్తోందన్న భయంతో రైతులున్నారు. ఈ తరుణంలో నాగపూర్ మార్కెట్టు రైతన్నకు అనుకూలంగా వుండటంతో పల్నాడులోని దుర్గి, వెల్దుర్తి, మాచర్ల, రెంటచింతల, గురజాల, దాచేపల్లి, కారంపూడి, పిడుగురాళ్ళ, మాచవరం మండలాలనుంచి రైతాంగం దూరమైనప్పటికీ నాగపూర్ వెళ్ళేందుకు సిద్ధపడుతున్నారు. అక్కడకు వెళ్ళేందుకు కొంత కష్టమైనప్పటికీ ధరవస్తుందని






మాచర్ల బస్టాండ్ వద్ద ధర్నా చేస్తూ మిర్చిని తగులబెడుతున్న రైతులు

ధీమా, అమ్మినవెంటనే నగదు చెల్లి స్తుండటంతో ఇబ్బందులు ఏమీ వుండటంలేదని ఇప్పటికే నాగపూర్ మార్కెట్లో మిర్చి అమ్మివచ్చిన దుర్గిమండల రైతులు చెబుతున్నారు.


గుంటూరుజిల్లా జయింట్ కలెక్టరు జనార్ధనరెడ్డి వాణిజ్య పన్నులశాఖ, ఎగుమతిదారులు, కమీషన్ ఏజంట్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి, కమీషన్ ఏజంట్లు, ఎగుమతిదారులు ధరపడి పోకుండా చూడాలని కోరారు. యార్డులో కమీషన్ వ్యాపారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని జె.సి. హామీ యిచ్చారు. మిర్చిరైతులకు గిట్టుబాటు ధరకల్పించాలని జాయింట్ కలెక్టరు జనార్ధన రెడ్డి ఆదేశించారు.

గుంటూరు అగ్రికల్చర్ మార్కెట్టు యార్డు కార్యదర్శి యం. శివరామయ్య మాట్లాడుతూ యార్డులో 481 మంది కమీషన్ వ్యాపారులు, 150 మంది ఎగుమతిదారులు రెగ్యులర్గా వ్యాపారము చేస్తున్నారని చెప్పారు. అధిక వడ్డీలకు అప్పులుతెచ్చి పంటసాగుచేసిన వ్యవసాయ దారులు తక్కువధరకు అమ్ముకోలేక, కోల్డ్స్టోరేజీలలో నిల్వచేసే శక్తిలేక దిగాలు చెందుతున్నారు.



జాతీయ రహదారిపై మిర్చి క్వింటాలుకు 3000 రూ.ల ధర నిర్ణయించాలని కోరుతూ రాస్తారోకో


ఈ నేపధ్యంలో రైతులు మార్క్ఫెడ్ ద్వారా మిర్చి కొనుగోళ్ళు జరపాలని, క్వింటాల్ధర 3000 రూపాయల చొప్పున ఇవ్వాలని జిల్లా వ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకో, పంట దిగుబడులు తగులబెట్టడం వంటి నిరసనలతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు.



విజయనగరం జిల్లా చీపురుపల్లిలో రైతుకు గిట్టుబాటుధర కల్పించాలని డిమాండ్ చేస్తూ మిర్చి, ప్రత్తి, పొగాకు పంటలను దగ్ధం చేస్తున్న రైతులు

పొగాకు, మిర్చి పంటలకు రైతుల వద్ద కనీస ధరలు

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రాజశేఖరరెడ్డి బాధ్యతా రహిత ప్రకటనలు,
రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వినాశనకరము



- శ్రీ పావులూరి శ్రీమన్నారాయణ

ఆంధ్రప్రదేశ్‌లో కోస్తా జిల్లాలలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పొగాకు, మిర్చి వ్యవసాయ ఉత్పత్తులు ముఖ్య పాత్ర వహిస్తున్నాయి. లక్షలాది చిన్నపెద్ద రైతులు, వారి వ్యవసాయానికి అనుబంధంగా లక్షలాది వ్యవసాయ కార్మికుల జీవన భృతికి, తద్వారా వారికి బ్రతుకు తెరువు లభిస్తున్నది. ఈ పంటలకు కోస్తా జిల్లాల భూములు, శీతోష్ణస్థితి, అపార మానవ వనరులు అనుకూలంగా ఉన్నందువలన వీటి వ్యవసాయము జయప్రదముగా జరుగుచున్నది. రైతాంగానికి, వ్యవసాయ కూలీలకు మనుగడలభిస్తున్నది. ఈ కనీస పరిజ్ఞానము లేని రాష్ట్ర ముఖ్యమంత్రి యొక్క అనుచితమయిన, అర్థరహితమైన, అవివేకమయిన ప్రకటనలు గర్హనీయము.

ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు

రైతులకు, కూలీలకు తమ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లభించవలసియున్నది. అదేవిధముగా పారిశ్రామిక ఉత్పత్తులకు కూడా గిట్టుబాటు ధరలు లభించాలి. ప్రభుత్వ మద్దతు ద్వారా గిట్టుబాటుతో పాటు, లాభము కూడా కొంత కల్పించవలసియున్నది. లేకపోతే వ్యవసాయము గాని, పరిశ్రమలుగాని నిలబడలేవు. బ్రతకవు. స్వాతంత్ర్యం రాకముందు బ్రిటీష్ పాలకులు అధిక దిగుబడులు సాధించాలని ప్రోత్సహించారు. ఈ అధిక దిగుబడులు రైతాంగమునకు గిట్టుబాటు అవుతున్నాయా లేదా అనే విషయము పట్టించుకొనకుండా, వాటికి తగిన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడానికి యత్నించలేదు స్వరాజ్యం వచ్చిన తరువాత కేంద్రప్రభుత్వం రైతు సంఘాల ఆందోళనను, రైతునాయకుల నిర్విరామ కృషిని గమనించి, వ్యవసాయదారుల అభివృద్ధికి తగిన ధరలు కల్పించుటకు ముందుకువచ్చి ధరల నిర్ణాయక కమిటీని ఏర్పరచి పంటలకు ధరలు నిర్ణయించడం ప్రారంభించింది. ముందుగా తిండిగింజలు - వరిధాన్యం, గోధుమలకు నిర్ణయించి వాటిని రైతులకు ఇప్పించడానికి ప్రభుత్వ స్థాయిలో భారత ఆహార సంస్థ ఎఫ్‌సిఐని నెలకొల్పి, రైతుల వద్ద ధాన్యాన్ని, గోధుమలు ఎఫ్‌సిఐ చేత కొనుగోలు చేయించి, ఆ రైతులకు రక్షణ కల్పిస్తున్నారు. ఈ ఎఫ్‌సిఐలో అధికారుల, రాజకీయ నాయకుల అవినీతి వలన ఏటా పదివేల కోట్ల రూపాయలు నష్టం వచ్చినా కొనుగోలు, పంపకంకు స్థిరరూపం కల్పించారు. ఈ ఎఫ్‌సిఐ నిర్మాణానికి నాటి కేంద్రమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారి పట్టుదల, విశేష కృషి ఎంతో ప్రశంసనీయమయినది.

మిగతా పంటలకు గిట్టుబాటు ధరలు

అదేవిధంగా పొగాకు, చెరుకు, ప్రత్తి, జనపనార, రబ్బరు, నూనెగింజలు మొదలయిన పంటలకు కేంద్ర ప్రభుత్వం ఏటా గిట్టుబాటు ధరలను నిర్ణయించి ప్రకటిస్తూ వచ్చింది. కాని మిర్చికి, పసుపుకు, పప్పుధాన్యాలకు, అపరాలకు మద్దతు ధరలు నిర్ణయించబడడం లేదు. ఈ నిర్ణయం చేయవలసినది కేంద్రప్రభుత్వము. కేంద్ర ప్రభుత్వానికి నివేదించి విన్నవించి ఒప్పించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది. ఈ సత్యం రాజశేఖరరెడ్డిగారికి తెలియకా లేక మనకెందుకులే అనుకొని తప్పించుకు వ్యవహరిస్తున్నారా?

రాష్ట్రంలో పండే పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడం రాష్ట్రప్రభుత్వం విధి. ఈ విషయంలో ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేశారా? చేయకపోతే ఎందుకు చేయలేదు? ఈ విషయంలో గత ప్రభుత్వాలు, కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల ప్రభుత్వాలు ఎందుకు పట్టించుకోలేదు? కేంద్రంలో తమకు అనుకూలమయిన బి.జె.పి. ఉన్నప్పుడు నాటి ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు ఎందుకు కృషి చేయలేదు? సమస్య తలెత్తినప్పుడు తాత్కాలికంగా మార్క్‌ఫెడ్లో, నాఫెడ్లో ఎవరో కొనాలి అని, ప్రస్తుత ప్రభుత్వాన్ని నిందించడం చంద్రబాబు యొక్క అవకాశవాదాన్ని తెలుపుచున్నది. తమ పార్టీ పాలనలో చంద్రబాబుగారు పొగాకు, మిర్చి రైతులను కాపాడడానికి చేసిన నిర్మాణాత్మక కృషి శూన్యం. కేంద్రప్రభుత్వం నుండి రాష్ట్రం కనీస ధరలను సాధించడానికి ఈ యాభై సంవత్సరాల నుండి ఏ ప్రభుత్వం కృషిచేయకపోవడం అత్యంత దారుణం, క్షమార్హంకాదు. రైతు రక్షణ మరచిపోయి, ఏవో వాగ్దానాలు, ఏవో విమర్శలు చేయడం రాష్ట్రం యొక్క దురదృష్టం. పార్లమెంటులో, శాసన సభలలోని ప్రజా ప్రతినిధులకు ఈ సమస్యలు పట్టకపోవడం విచారకరం.

పొగాకు రైతు రక్షణ

పొగాకు వ్యవసాయం శతాబ్దంగా జరుగుతున్నది. ధరలలో ఎగుడు దిగుడులు ఉండేవి. ఈ మధ్యకాలంలో సిగరెట్ తయారీదారులకు, ఎగుమతి వర్తకులకు పొదుగు కోసి పాలు తాగాలనే లక్షణం ఏర్పడింది. వ్యవసాయం గిట్టుబాటుగా లేదు. రైతులు దోపిడీకి గురి అయ్యారు. ప్రత్యేకంగా పంట పెరిగినప్పుడు రైతులు నిలువు దోపిడీ చేయబడుచుండేవారు. అటువంటి సందర్భాలలో కేంద్రప్రభుత్వము ఎస్‌టిసి ద్వారా పొగాకు కొనుగోలు చేయించి ధరల స్థిరీకరణకు సాయపడేవారు. దోపిడీదారు నుండి రైతు రక్షణకు పొగాకు బోర్డు ఏర్పాటు చేయబడింది. బోర్డు రాకముందు ఉన్న కనీస ఎగుమతి ధరలు ఏటా ప్రభుత్వం నిర్ణయించింది. బోర్డు ఆవిర్భావముతో రైతులకు కనీస ధరలు నిర్ణయించి, వాటి అమలుకు పొగాకు మార్కెటింగును వేలం పద్ధతి ద్వారా 1984 నుండి ఏర్పాటుచేసింది. వేలం పద్ధతిలోని కొన్ని బలహీనతలను ఆసరాగా చేసుకొని, అవినీతిపరులయిన కొందరు బోర్డు ఉద్యోగుల కుతంత్రాలతో వేలములో ఆశించిన పోటీని లేకుండా చేస్తూ వర్తకులు రైతులను యధేచ్ఛగా దోపిడీ చేస్తూనే ఉన్నారు. రైతుల వద్ద మద్దతు ధరలు నామమాత్రంగా పెంచుతూ కేంద్రప్రభుత్వం పరోక్షంగా వర్తకుల కొమ్ముకాస్తున్నది.

బోర్డు ఎన్ని కట్టుబాట్లు చేసినా అప్పుడప్పుడు మార్కెటింగ్‌లో సంక్షోభం తలెత్తుతూన్నది. ఇంతవరకు రాష్ట్రంలో ఏపార్టీ ప్రభుత్వం కాంగ్రెస్ గాని, తెలుగుదేశంగాని పొగాకు రైతులను పట్టించుకొనలేదు. మొసలి కన్నీరు కారుస్తూ, ఇతర పార్టీలను నిందించడం రాష్ట్ర ప్రభుత్వాలకు

స్త్రీలకు స్వయం ఉపాధి పథకాలు

వాషింగ్, క్లీనింగ్ పౌడర్ల తయారీ

వాషింగ్ పౌడర్ తయారీ :

ఒక కేజీ వాషింగ్ పౌడర్ తయారీకి కావలసిన ముడి పదార్థాలు:

పదార్థాల పేర్లు	పరిమాణం
1. యాసిడ్ స్లర్రీ (హర్డ్)	150 గ్రామ్స్
2. సోడా యాష్ (బట్టల సోడా)	400 గ్రామ్స్
3. సోడియం సల్ఫేటు	200 గ్రామ్స్
4. సోడియం ట్రైపోలి ఫాస్ఫేటు (ఎస్.టి.పి.పి.)	100 గ్రామ్స్
5. ట్రైసోడియం ఫాస్ఫేటు (టి.ఎస్.పి.)	80 గ్రామ్స్
6. కార్బాక్సి మిథైల్ సెలో (సిఎమ్‌సి)	20 గ్రామ్స్
7. రంగు (నీలం / పసుపు / ఆకుపచ్చ)	0.5 గ్రామ్స్
8. నీరు	30 మి.లీ.
9. సెంటు	0.3 మి.లీ.

కావలసిన పరికరాలు :

1. ప్లాస్టిక్ బకెట్, 2. త్రాసు, 3. అవున్స్ గ్లాసు లేదా ప్లాస్టిక్ గ్లాసు, 4. కర్రపుల్ల, 5. జల్లెడ.

తయారుచేసే విధానము :

మొదట సోడాయాష్‌ను జల్లించుకోవాలి. కొలత ప్రకారం తీసుకున్న సోడా యాష్‌ను ప్లాస్టిక్ టబ్ లేదా బకెట్‌లో పోసుకోవాలి. కొద్ది, కొద్దిగా అంటే సన్న ధారలాగా యాసిడ్ స్లర్రీని పోస్తూ బాగా పుల్లతో కలపాలి. యాసిడ్ స్లర్రీ పూర్తిగా సోడా యాష్‌లో కలిసే వరకు కలపాలి. తర్వాత టి.ఎస్.పి. వేసి బాగుగా కలపండి. ఆ తర్వాత ఎస్.టి.సి.సి., టి.సి.సి., పి.ఎమ్.సి., సోడియం సల్ఫేటు కలపండి. చివరగా మనకు నచ్చిన రంగును కొలతలో తీసుకున్న నీటిలో కలిపి తర్వాత మిశ్రమంలో పోసి కలపాలి. దీనిలో ఉండలు లేకుండా చేతితో నలపాలి. తరువాత కొంత సెంటును కావాలంటే వేసుకోవచ్చును. ఈవిధంగా తయారైన పౌడర్‌ను గాలిలో ఆరబెట్టాలి. ఒకరోజు ఆరబెట్టిన తరువాత నిల్వచేసుకొని వాడుకుంటే చాలా బాగుంటుంది.

తీసుకోవలసిన జాగ్రత్తలు :

1. యాసిడ్ స్లర్రీ చర్మం మీద పడకుండా చూసుకోవాలి. చేతితో దానిని కలపకూడదు. 2. యాసిడ్ స్లర్రీని సోడా యాష్‌లో పోసి చేతితో కలపకూడదు. 3 మూతికి బట్టకట్టుకుంటే మంచిది. 4. చేతులకు గ్లౌజులు తొడుక్కుంటే మంచిది.

క్లీనింగ్ పౌడర్ తయారీ :

పదార్థాల పేర్లు	పరిమాణం
1. సోడా యాష్	100 గ్రాములు
2. యాసిడ్ స్లర్రీ	20 గ్రాములు
3. టి.ఎస్.సి. (ట్రైసోడియం ఫాస్ఫేటు)	25 గ్రాములు
4. డోలమైట్ పౌడర్	855 గ్రాములు

కావలసిన పరికరాలు :

1. ప్లాస్టిక్ టబ్ లేదా బకెట్, 2. త్రాసు, తూనికరాళ్ళు, 3. అవున్స్ గ్లాసు లేదా ప్లాస్టిక్ గ్లాసు, 4. జల్లెడ.

తయారుచేసే విధానం :

మొదట కొలత ప్రకారం సోడా యాష్‌ను టబ్ లేదా బకెట్‌లో పోసుకోవాలి. కొద్ది, కొద్దిగా అంటే సన్న ధారలాగా యాసిడ్ స్లర్రీని పోస్తూ పుల్లతో బాగా కలపాలి. ఈవిధంగా యాసిడ్ స్లర్రీని పూర్తిగా సోడా యాష్‌లో కలిసే వరకూ కలపాలి. తరువాత "టి.ఎస్.పి." వేసి బాగా కలపాలి. ఆ తరువాత డోలమైట్ పౌడర్‌వేసి కలపాలి. ఈవిధంగా తయారైన పౌడరును, గాలిలో ఒకరోజు ఆరబెట్టి తరువాత నిల్వ చేసుకోవాలి.

- ఆచార్య ఎన్.జి. రంగా కృషి విజ్ఞాన కేంద్రము - కావూరు.

అలవాటు అయింది. మార్కెటు మందగించడానికి అంతర్జాతీయ రంగంలో వస్తున్న పరిమాణాలు కూడా కారణం. తగిన రేట్లు కల్పించి, ఉత్పత్తి తగ్గకుండా, రైతుకు నష్టంరాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దెబ్బతినకుండా చూడడం రాష్ట్ర ప్రభుత్వం యొక్క విద్యుక్త ధర్మం.

మిర్చి రైతుల దుస్థితి

నాణ్యమయిన మిర్చికి దేశంలో ఆంధ్రప్రదేశ్‌దే అగ్రతాంబూలం. ఆంధ్రా మిర్చికి ప్రపంచంలోనే పోటీలేదు. ఇటు పంటను చూచి రాష్ట్ర ప్రభుత్వం గర్వపడాలి. రైతులకు ప్రోత్సాహం కల్పించాలి. అందుకు భిన్నంగా ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి అవివేక ప్రకటనలు రైతులకు తీవ్రహాని కలిగించగలవు. కేంద్రప్రభుత్వంచే మిర్చి, పసుపు పంటలకు కూడా కనీస ధరలు ఏటా నిర్ణయించి, ప్రయివేటు వర్తకులు రంగంలోకి దిగకుండా సంక్షోభం కల్పించడానికి యత్నం చేసినపుడు ప్రభుత్వ సంస్థలచే కొనుగోలు చేయించాలి. అది చేయలేక అసమర్థ ప్రకటనలు చేయడం రైతులను మోసం చేయటమే. అంతేగాని రైతులకు ఋణాలు ఈయవద్దని చెప్పడం అన్యాయం. పొగాకు రైతులకు బ్యాంకులిస్తున్న ఋణాలు ఆపాలని రాజశేఖరరెడ్డిగారి అభిమతమా? శాసనసభలో, పార్లమెంటులో స్వార్థ శక్తులయిన ప్రజా ప్రతినిధులకు ఈ సమస్యలు ఆలోచించే ఆసక్తిగాని, తీరికగాని కనపడదు.

కనీస ధరలు అమలుచేయాలంటే..

ప్రతి పంటకు రైతులకు గిట్టుబాటుగాగల కనీసధర ప్రతి సంవత్సరం నిర్ణయించి సకాలములో ప్రకటించాలి. ఆ కనీస ధరలు అమలు చేయాలంటే మార్కెట్టులో వర్తకుల మధ్య పోటీ కల్పించాలి. యఫ్‌సిఐ రైతుల నుండి నేరుగా ధాన్యం కొంటూ మార్కెట్టులో మందము నివారిస్తున్నది. అట్లే పొగాకు బోర్డువారు వేలం ప్రవేశపెట్టిన వేలం పద్ధతిని వమ్ము చేయడానికి వర్తకులు తప్పుడు మార్గాలు వెతుకుతుంటారు. ప్రతి సంవత్సరం పొగాకు పంటలో సగభాగాన్ని కొనడానికి కావలసిన వసతులు ప్రభుత్వ రంగ సంస్థను శాశ్వత ప్రాతిపదికపైన ఏర్పాటుచేసి, మార్కెట్‌లో సర్వదా పోటీ ప్రవేశపెట్టాలి. గుత్త వర్తకులను అదుపుచేయ గలగాలి. అట్లే మిర్చి కొనుగోలు ప్రత్యేక ప్రభుత్వరంగ సంస్థను స్థాపించి, మార్కెట్టులో నిలబడాలి. పసుపుకు కూడా అప్పుడు రైతుకు రక్షణ కలుగుతుంది. కాటన్ కార్పొరేషన్‌లో కొనుగోళ్ళ విధానంలో కొన్ని లోపాలున్నా, రైతులనుండి ప్రతి కొనుగోలు చేస్తున్నది. ప్రతి సంవత్సరం సరుకు మార్కెట్టు కొచ్చినప్పుడు రైతుల ఆందోళనలు, రాజకీయ నాయకుల ప్రకటనలు లేకుండా, ప్రభుత్వరంగ సంస్థలు మార్కెట్టులో ఉంటే విక్రయ కార్యకాలాపాలు సాఫీగా జరిగిపోతున్నాయి. ధాన్యం విక్రయ విషయంలో ఫుడ్ కార్పొరేషన్ సర్వదా సన్నద్ధంగా ఉన్నందు వలన సమస్యలు తలెత్తడం లేదు. ఉద్యోగులు అవినీతి, రాజకీయ నాయకులు దొంగబుద్ధులు అరికట్టించడానికి మార్గాలు వెతకాలి.

రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరవాలి

రాష్ట్ర ముఖ్యమంత్రి కళ్లుతెరచి చూడాలి. మంత్రాలకు చింతకాయలు రాలవు. ఉపన్యాసాలతో ప్రజల కడుపులు నిండవు. గ్రామీణ ప్రజల వ్యవసాయ కార్మికుల, చేనేత కార్మికుల బ్రతుకులు కొనసాగాలంటే వారికి తగిన పనులు, తద్వారా సంపాదన కల్పించి, వారి కొనుగోలు శక్తి పెంపొందించాలి. పేదరిక నిర్మూలన పథకాలు అమలుచేయబడాలి. మూలాధారములయిన వ్యవసాయము, చేనేత పరిశ్రమలు జయప్రదముగా జరిగిన నాడే పేదరిక నిర్మూలన సాధ్యం కాగలదని ముఖ్యమంత్రి అవగాహన చేసుకొనాలి. ★ ★ ★


పట్టుపరిశ్రమ - మల్బరీ తోటల పెంపకం

మల్బరీ సాగు చేయుట : మల్బరీ తోటలపెంపకము, పట్టుపురుగులు పెంచి పట్టుకాయలు ఉత్పత్తి చేయుట మొదలగు ముఖ్యాంశములు కలిగి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభము చేకూర్చగల కుటీర పరిశ్రమ పట్టుపరిశ్రమ. సన్న, చిన్నకారు మరియు మధ్యతరగతి రైతులకు ఇది ఎంతో లాభము చేకూర్చి సంవత్సరమంతయు ఉపాధి కల్పించే ఏకైక వ్యవసాయ సంబంధ పరిశ్రమ. ఏ ప్రాంతములోనైనను నీటి వసతిగల మెట్టభూములందు మిగతా పంటలు అనగా, ప్రత్తి పొగాకు, మిర్చి, చెఱకు మొదలగు పంటకలన్నా ఎక్కువ ఆదాయము పొందవచ్చును. ఈ పరిశ్రమ చేపట్టుటలో ముఖ్య విశేషమేమనగా, సంవత్సరం పొడవునా ప్రతీ రెండు నెలలకు ఒక్కసారి ఆదాయము పొందవచ్చును. నీటి సౌకర్యము గల ఎకరము భూమినుండి మొదటి సంవత్సరము షుమారు రూ. 20,000/-ల వరకును, రెండవ సంవత్సరం నుండి షుమారు రూ. 35,000/-, 45,000/-ల వరకును ఆదాయం పొందవచ్చును. మల్బరి తోటను ఒక్కసారి సాంప్రదాయ పద్ధతిలో నాటిన యెడల దాదాపు 10 - 15 సంవత్సరాల వరకు దిగుబడి నిస్తుంది.

పట్టు పరిశ్రమ అభివృద్ధికి గుంటూరు జిల్లాలో అనుకూలమైన వనరులు కలవు. ప్రస్తుతం సత్తెనపల్లి, కొల్లూరు, అమరావతి, మంగళగిరి, నకరికల్లు వంటి ఏరియాలలో ఎక్కువగాను మరియు మిగతా మండలాలలో కూడ పట్టు పరిశ్రమను చేపట్టి రైతులు అధిక లాభములు పొందుచున్నారు.

పట్టు పరిశ్రమయందు ముఖ్యముగా 3 భాగములున్నవి. (1) మల్బరీ తోటల పెంపకం, (2) పట్టు పురుగులను పెంచి పట్టుకాయలను పండించుట, (3) పట్టుకాయల నుండి పట్టు దారం తీయుట.

మల్బరీ తోటల పెంపకం



1. మల్బరీ మొక్కకు అనువైన నేలలు : మల్బరీ మొక్కలను ఎటువంటి భూములందైనను పెంచవచ్చును. ప్రత్యేకించి సారవంతమైన ఎర్ర రేగడి నేలలు, ఎర్ర ఒండ్రు మట్టి నేలలు శ్రేష్టమైనవి. స్వల్ప ఆమ్ల స్వభావము కల 6/5 - 6/8 పి. హెచ్. నేలలు అనుకూలము.

2. భూసార పరీక్షలు చేయించి తగిన సూచనలు పొందవలెను.

3. భూమిని తయారుచేయుట : వర్షాలు ప్రారంభమైన వెంటనే మే, జూన్ నెలలో నేలను 30 - 40 సెం.మీ. లోతుగా దున్నవలెను. తరువాత నేలను వీలైనంత మెత్తబడేటట్లు రెండు, మూడుసార్లు దున్ని నేలను చదునుచేసుకోవలెను.

ఒక ఎకరాకు సంవత్సరమునకు 8 ఎడ్ల బండ్ల పశువుల ఎరువును వేసి కలయ దున్నవలెను. మొక్క - మొక్కకు మరియు వరుస - వరుసకు మధ్య దూరం 2 అడుగులు వుంచి నాట వలెను.

మల్బరీ పుల్లలు :

1. అధిక నాణ్యతకల్గి అధిక దిగుబడినిచ్చు యమ్ 5 మల్బరీ పుల్లలు ఎంపికచేసి నాటుకొనవలయును.
2. మల్బరీ పుల్లలను 6 - 8 నెలల వయస్సు కల్గిన మల్బరీ తోటల నుండి తయారు చేసుకొనవలెను.
3. మల్బరీ పుల్లల పొడవు 6 - 8 అంగుళములు మరియు 3 - 4 ఆరోగ్యవంతమైన మొగ్గలను కలిగి ఉండవలెను.

నీటి పారుదల వసతి : ఇసుక నేలల్లో 10 రోజుల కొకసారి రేగడి నేలల్లో 15 రోజుల కొకసారి నీరు కట్టవలెను.

ఎరువుల వాడకం :

1. పశువుల ఎరువు 20 టన్నులు (1 హెక్టారుకు) జూన్, జూలై మాసాలలో మొక్కలు కోసిన తరువాత వేయవలెను.
2. రసాయనిక ఎరువులు (1 హెక్టారుకు)

వరుస పద్ధతి 5 మోతాదులలో	**పాదుల పద్ధతి 6 మోతాదులలో**
N P.K (కేజీలలో)	N.P.K. (కేజీలలో)
60 : 60 : 60	60 : 60 : 60
60 - -	40 - -
60 : 60 : 60	40 - -
60 - -	60 : 60 : 60
60 :	40 - -
- -	40 :
300 : 120 : 120	280 : 120 : 120

కలుపు తీత : కలుపు మొక్కలు భూసారమును తగ్గించుటయే కాక మల్బరీ మొక్క పెరుగుదలకు అవరోధము కలుగజేయును. కలుపును మొదటి 3 నేలల్లో 3 సార్లు వేర్లతో సహా తీయవలెను. మల్బరీ మొక్క వ్రేళ్ళకు ఏ మాత్రం హాని కలుగరాదు. కలుపు తీతకు లోతుగా త్రవ్వుట వలన నేల వదులై మొక్కలు చురుకుగా పెరగడానికి వీలవుతుంది.

ఆకుకోత : మొదటి మూడు దశల వరకు ఆకులను కోసివేయవలెను. ఆ తరువాత 4 - 5 దశలకు కొమ్మలను కోసి వేయవలెను.

మల్బరీ ఆకు సేకరణ : చల్లని సమయములలో మాత్రమే ఆకులను సేకరించవలెను.


నిల్వచేయు పద్ధతులు : కోసిన ఆకులను నేలపై పలుచగా పరచి, తడిగోనె కప్పవలెను.

మొక్కలు కోత (ప్రూనింగ్) : సంవత్సరమునకు ఒక పర్యాయము మొక్క మొదలు చీలిపోకుండా కోయవలెను.

జీవ రసాయనాలు : అధిక నాణ్యత, అధిక దిగుబడి కొరకై జీవ రసాయనాలు (బయోఫెర్టిలైజర్స్)ను ఉపయోగించవలెను. వర్మికల్చర్ కంపోస్టు బయో ఫర్టిలైజర్స్ వాడుట వలన రసాయనిక ఎరువుల వాడకం తగ్గించవచ్చును.

పైన వివరించబడిన వ్యవసాయ పద్ధతులు అనుసరించడం వలన ఒక హెక్టారుకు 25,000/ నుండి 30,000/- కి.గ్రా. మల్బరీ ఆకు దిగుబడి సునాయాసముగా లభిస్తుంది.

పట్టు పురుగులను పెంచు గృహము : ఒక ఎకరము మల్బరీ తోటకు 30 × 15 × 12 అడుగుల ఘనపరిమాణం గల మరియు ఉత్తర/ దక్షిణదిక్కులవైపు ముఖద్వారము ఉండునట్లుగా గదిని



కట్టవలెను. గదిచుట్టూ వరండా కలిగి గాలి, వెలుతురు సమృద్ధిగా ప్రసరణ జరుగునట్లు ఎదురెదురు కిటికీలు ఉండునట్లుగా నిర్మించు కొనవలెను. పై కప్పు గడ్డితో వేయుట మంచిది.

పట్టు పురుగులు పెంచుటకు పరికరములు : ఒక ఎకరమునకు 3" పరిమాణముగల (100) వెదురు తట్టలు మరియు 6' × 4' పరిమాణము గల (60) చంద్రికలు కావలయును.



పట్టు గ్రుడ్లు : ప్రకాశం మరియు కృష్ణాజిల్లాలోని ప్రభుత్వ పట్టు గ్రుడ్ల ఉత్పత్తి కేంద్రముల నుండి నాణ్యమైన పట్టు గ్రుడ్లను పొందవలెను.

రోగ నిరోధక కార్యక్రమము : ప్రతీ పంట ముందు మరియు తరువాత ఒక్కొక్కసారి 50 గ్రాముల బ్లీచింగ్ పౌడరును ఒక లీటరు నీటితో బాగుగా కలిపి 5% బ్లీచింగు ద్రావణమును తయారుచేసి గదిని, పరికరములను శుభ్రము చేసుకొనవలెను. 2%, 4%, ఫార్మాలిన్ ద్రావణముతో గదిని, పరికరములను శుభ్రపరచు కొనవలెను. ఫార్మాలిన్ ద్రావణమును అధికము చేసుకొనుటకు 0.5% సున్నపు నీటిని కలుపుకొనవలెను. 2% ఫార్మాలిన్ ద్రావణము తయారీ 36% గాఢత గల ఒక భాగం ఫార్మాలిన్ ద్రావణమునకు 17 భాగాల నీటిని కలిపినయెడల 2% ఫార్మాలిన్ ద్రావణము తయారగును. వ్యాధి నిరోధక కార్యక్రమము చేపట్టుట వలన పురుగులకు వచ్చు వ్యాధులను నివారించవచ్చును.

గ్రుడ్ల రవాణాయందు జాగ్రత్త : చల్లటి వేళల్లో గ్రుడ్లను రవాణా చేయవలెను.

పట్టు గ్రుడ్లను పొదిగే విధానము: ఉష్ణోగ్రత 25 డిగ్రీ సెంటీగ్రేడ్ మరియు 90% తేమగల వాతావరణ పరిస్థితులను సమకూర్చి గ్రుడ్లు నీలిరంగు మారే వరకు పొదగవలయును.

బ్లాక్ బాక్సింగ్ : గ్రుడ్లు బూడిద రంగులోనికి రాగానే నల్లటి పట్టలోగాని, నల్లటి పేపరును గాని కప్పి ఉంచి బ్లాక్ బాక్సింగ్ చేయవచ్చును. ఈ విధంగాచేయుట వలన 90% పట్టు గ్రుడ్లు ఒకేసారి పగులునట్లు చేయవచ్చును.

చాకీ పురుగుల పెంపకము : చాకీ పురుగుల పెంపకము సాంకేతిక పద్ధతులనుపయోగించి పెంచితే అవి ఆరోగ్యవంతముగా బలిష్టంగా పెరిగిరోగాల్ని ఎదుర్కొని పంట అధిక దిగుబడి పొందుటకు దోహదపడును. చాకీ పురుగులకు నాణ్యమైన రసపూరితమైన పుష్టికరమైన అప్పుడే కోయబడిన ఆకులు ఆహారముగా వేయవలెను. పెరాఫిన్ పేపరును, స్పాంజి ముక్కలను వాతావరణమును బట్టి తప్పనిసరిగా వాడవలెను. చాకీ పురుగుల మేతకు ప్రత్యేకముగా 1/2 లేదా 1/4 ఎకరమును కేటాయించి ఎక్కువ మోతాదులో పశువుల ఎరువు వేసిన యెడల పురుగులు బలిష్టంగా పెరుగును.

బ్రషింగు : వెదురు తట్టలోనికి అమర్చిన పడకపైకి తెల్లటికోడి ఈక సహాయముతో పురుగులను బ్రష్‌చేసి తడిపిన స్పాంజి ముక్కలను ఉంచి పెరాఫిన్ పేపరును కప్పవలెను.

చాకీ పురుగులకు అవసరమగు పరిస్థితులు : 1

	ఉష్ణోగ్రత	(100 గుడ్లకు) గాలిలో తేమ శాతం	ఆకుసైజు (చ॥సెం॥లలో)	మేపవలసిన ఆకు (కేజీలలో)	మేతల సంఖ్య	కావలసిన తట్టల సంఖ్య
1వ దశ	27° సె	80 - 90	0.5 - 2.0	2 - 2.5	4	2
2వ దశ	27° సె	80 - 90	2.0 - 4.0	6 - 7	4	5
3వ దశ	27° సె	- 80	4.0 - 6.0	25 - 30	4	10

గుంటూరు జిల్లా 'పట్టు పరిశ్రమ' శాఖ, పట్టు పరిశ్రమ సహాయ సంచాలకులు
శ్రీ కె.హెచ్. గోపాలకృష్ణ *(తరువాయి వచ్చే సంచికలో)*


గ్రామ పంచాయితీలకు నిధులు, అధికారాలు, విధులు వెంటనే బదిలీ చేయకపోతే ఉద్యమం చేస్తాం!

రాజేంద్రప్రసాద్ హెచ్చరిక

ఖమ్మంజిల్లా పంచాయితీ సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో 23-3-2005న ఖమ్మం పట్టణంలో మధ్యాహ్నం 1.00 గంటకు ఖమ్మం జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో "ఖమ్మం జిల్లా సర్పంచ్‌ల సమావేశము జరిగినది. ఈ సమావేశానికి ఖమ్మం జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి రామనాధం అధ్యక్షత వహించినారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ పంచాయితీ సర్పంచ్‌ల సంఘం గౌరవ అధ్యక్షులు అయిన యలమంచిలి బాబూ రాజేంద్రప్రసాద్ ప్రసంగిస్తూ "రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడిచిపోతున్నా, తాను ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ఇంతవరకు గ్రామ పంచాయితీలకు, మండల పరిషత్‌లకు, జిల్లా పరిషత్‌లకు నిధులు, అధికారాలు, విధులను రాజ్యాంగం ప్రకారం ఇవ్వకపోవడం అన్యాయం, అక్రమమని, కనుక వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ప్రభుత్వాలకు నిధులు, విధులు, అధికారాలను ఇవ్వకపోతే రాష్ట్ర వ్యాప్తంగా నున్న 21943 మంది సర్పంచ్‌లు, 14645 మంది ఎం.పి.టి.సి.లు, 1103 మంది జడ్.పి.టి.సి.లు 1103 మంది ఎం.పి.పి.లు కల్సి ఐక్యంగా పెద్ద ఎత్తున ఉద్యమించుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని రాజేంద్రప్రసాద్ హెచ్చరించినారు. రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా గ్రామ పంచాయితీలకు ఇవ్వవలసిన అధికారాలను, నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకపోగా ప్రస్తుతం ఉన్నవాటిని కూడా తీసివేస్తోందని, అందులో భాగంగానే గ్రామ పంచాయితీలకు ఇప్పటివరకు ఇస్తున్న కరువు బియ్యం, కరువు నిధులు, హడ్కో నిధులు, ఆర్.ఆర్.ఎం. నిధులు మొ॥ వాటిని పంచాయితీలకు ఇవ్వకుండా ఎం.ఎల్.ఏ. లకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తోందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని, 73వ రాజ్యాంగ సవరణకు ఇది తూట్లు పొడుస్తోందని, దీనివలన గ్రామ పంచాయితీలకు తగిన నిధులు లేక గ్రామాలలో పనులు చేయలేక ప్రజలతో సర్పంచ్‌లు అనేక నిందలు పడుతున్నారని, ఈ విధంగా గ్రామ పంచాయితీల్ని నిర్వీర్యం చేయడం సర్పంచ్‌ల్ని బలహీన పర్చడం లాంటి చర్యల్ని తమ సర్పంచ్‌ల సంఘం ఎటువంటి పరిస్థితు లలోను సహించేది లేదని, దీనికి దీటుగా తమ పంచాయితీ రాజ్ ఛాంబర్ ప్రతిస్పందిస్తుందని రాజేంద్రప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చ రించినారు.

గ్రామ పంచాయితీలకు, మండల పరిషత్‌లకు, జిల్లా పరిషత్‌లకు నిధులివ్వమంటే నిధులు లేవని చెప్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఎంఎల్ఎలకు కొత్తగా 50 లక్షల రూపాయల చొప్పున ఇవ్వడానికి ఏ విధంగా సిద్ధపడుతున్నారో గ్రామీణ ప్రజానీకానికి సంజాయిషీ చెప్పు కోవాలని రాజేంద్రప్రసాద్ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు సీనరేజ్ బకాయిలు, ఎస్.ఎఫ్.సి. నిధులను, లెవెన్త్ ఫైనాన్స్ బకాయిలను, శాలరీ గ్రాంట్ బకాయిలను కూడా గ్రామ పంచాయితీలకు విడుదల చేయకపోవడం వలన గ్రామాలలో ఏ పనులు చేయలేక సర్పంచ్‌లు పలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలకు కావాల్సిన మౌలికమైన ప్రాధమిక సౌకర్యాలైన త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజి, పారిశుధ్యం మొ॥ ముఖ్యమైన పనులు చేయడానికి నిధులు గ్రామ పంచాయితీలలో లేకపోవడం రాష్ట్రంలోని 21943 గ్రామ పంచాయితీలలోని 6 కోట్ల మంది గ్రామీణ ప్రజానీకం పలు ఇక్కట్లకు గురవుతున్నారని, కనుక రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవలసిన అన్నిరకాల నిధులను వెంటనే విడుదల చేయాలని లేకపోతే సర్పంచ్‌లు మరల పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం పైన ఉద్యమించుతారని



ఖమ్మంజిల్లా సర్పంచ్‌ల సదస్సులో ప్రసంగిస్తున్న యలమంచిలి బాబూ రాజేంద్రప్రసాద్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పదాల రామారెడ్డి, ఖమ్మంజిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు డా॥ వాసిరెడ్డి రామనాధం, గౌ॥ అధ్యక్షులు పుసులూరి నరేందర్, పంచాయితీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరంకి గురుమూర్తి.

రాజేంద్రప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.

రాష్ట్ర ప్రభుత్వం ఐ.ఎ.ఎస్.ల, 'ఉద్యోగ సంఘాల లాబీయింగ్‌కు తలొగ్గి ప్రస్తుతం గ్రామ పంచాయితీ కార్యదర్శులకున్న అధికారాలను తీసివేసి కొత్తగా రెవిన్యూ కార్యదర్శులను నియమించి వారికి ఆ అధికారాలను ఇవ్వడానికి ప్రయత్నించడం అమానుష చర్య అని, గ్రామ పంచాయితీలకు క్రొత్తగా అధికారాలను ఇవ్వకపోగా ఉన్నవాటిని తీసివేయడం దారుణమని, రెవిన్యూ కార్యదర్శులను క్రొత్తగా నియమిస్తే సహించేది లేదని, రెవిన్యూ అధికారాలన్నీ కూడా గ్రామ పంచాయితీలకే 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేసినారు.


అదేవిధంగా అధికార వికేంద్రీకరణ, స్థానిక స్వపరిపాలన, స్వయంపోషకత్వాలను స్థానిక ప్రభుత్వాలకు కల్పించినప్పుడే నిజమైన గ్రామ స్వరాజ్యం సిద్ధిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం మాటలలో కాక చేతలలో ఈ స్ఫూర్తిని చూపించాలని రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేసారు.

ఇటీవల కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన ఈ సంవత్సర కాలంలో క్రొత్తగా గ్రామాల సర్పంచ్‌లను 1500 మందిని సస్పెండ్ చేసి, వారి చెక్ పవర్‌లను రద్దు చేసినారని, కేవలం రాజకీయ కారణాలతో ఈ విధమైన కక్ష సాధింపు చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం పాల్పడుతోందని, ఈ విధమైన వేధింపులను సర్పంచ్‌ల సంఘం, పంచాయితీరాజ్ ఛాంబర్‌లు సహించేది లేదని, వెంటనే సర్పంచ్‌ల పైన సస్పెన్షన్స్ ఎత్తి వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.

కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం మాదిరిగా, రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా గ్రామంలో గ్రామ పంచాయితీలను కూడా గ్రామ ప్రభుత్వాలుగా ప్రకటించాలని, అదేవిధంగా మండల పరిషత్‌లను మండల ప్రభుత్వాలుగాను, జిల్లా పరిషత్‌లను జిల్లా ప్రభుత్వాలుగాను ప్రకటించి ఆవిధమైన అధికారాలు, విధులు, నిధులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఇవ్వాలని రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేసినారు. సామాన్య గ్రామీణ ప్రజానీకానికి తగిన న్యాయం జరిగే విధంగా గ్రామ పంచాయితీలలో పరిపాలనా సంస్కరణలను వెంటనే తీసుకుని రావాలని రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేసినారు.

ఇంకా ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పంచాయితీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు పి. రామారెడ్డి, ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు వీరంకి గురుమూర్తి, ఖమ్మం జిల్లా సర్పంచ్‌ల సంఘం ప్రధాన కార్యదర్శి పి. బ్రహ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కె. నారాయణ మొ॥వారు ప్రసంగించినారు. సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి సర్పంచ్‌లు పెద్ద ఎత్తున హాజరయినారు. ★ ★ ★

పెరుగుతున్న వాహన కాలుష్యం పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకత



డాక్టర్ వై. విజయలక్ష్మి
సైంటిస్ట్ (హోమ్ సైన్స్), ఏరువాక, గుంటూరు.

మనదేశంలో పెరుగుతున్న జనాభాతో పాటు పర్యావరణ కాలుష్యం కూడా పెరుగుతుంది. ఈ వాతావరణ కాలుష్యం నాలుగు రకాలుగా జరుగుతుంది. అది గాలివలన, నీటి వలన, శబ్దాల వలన మరియు భూమి వలన. వీటన్నిటిలో ముఖ్యమైనది గాలి కాలుష్యం, 64 శాతం గాలి కాలుష్యం కేవలం వాహనాల మూలంగానే కలుగుతుంది. సరైన నివారణోపాయాలు పాటించకపోవడం వలన గత పది సంవత్సరాలలో ఇది మరింతగా పెరిగిపోయింది. ఢిల్లీ, కలకత్తాలు ప్రపంచంలోనే బాగా కాలుష్యానికి గురైన పట్టణాలు. ఒకప్పుడు 'గార్డెన్ సిటీ' అనేపేరుగల బెంగుళూరు కూడా పాడైపోతుంది. దీనికంతా కారణం వాహనాలు.

ఈ వాహన కాలుష్యం సహజంగా ఏర్పడినదికాదు. మనం ఏర్పరచుకొన్నది. దీనికి కారణాలు - సాంకేతిక లోపాలు, చవకరకం ఇంధన వాడుక, సరైన వాహన సంరక్షణ చేయకపోవడం మరియు సరైన ట్రాఫిక్ ప్లానింగ్ లేకపోవడం.

ముందుగా ద్విచక్ర వాహనాల సాంకేతిక లోపాల గురించి తెలుసుకుందాము. ప్రస్తుతం మార్కెటులోమనకు నాలుగు స్ట్రోకులతోను, రెండు స్ట్రోకులతోను నడిచేవాహనాలు లభ్యమవుతున్నాయి. నాలుగు స్ట్రోకులతో నడిచే వాహనం ధర కొద్దిగ ఎక్కువ ఉంటుంది కాని కాలుష్యం కలిగించదు. రెండు స్ట్రోకులతో నడిచే వాహనాలు కాలుష్యాన్ని ఎక్కువగా పెంచుతున్నాయి. ఇవి తక్కువ ధరలో దొరకడం, తేలిగ్గా స్టార్ట్ అవడం, తక్కువ సంరక్షణ అవసరం వలన ఎక్కువమంది వినియోగదారులు వీటిని కొనుక్కొంటున్నారు. కాని వీటి మూలంగా 20 - 40 శాతం వరకు ఇంధనం వృధా అవుతుంది. ఒక్క ఢిల్లీ లోనే గత శతాబ్దాంతా నికి 69 శాతం ద్విచక్రవాహనాలు, 4 శాతం త్రిచక్ర వాహనాలు పెట్రోలుతో, రెండు స్ట్రోకుల ఇంజన్ల సాయంతో నడుస్తున్నాయి. ఈ ఇంజన్లు ఇంధనాన్ని పూర్తిగా కాల్చలేవు. దానిమూలంగా ఎక్కువ శాతంలో కార్బన్ మోనాక్సైడ్ మరియు హైడ్రోకార్బన్‌లు గాలిలోకి విడుదల అయి వాతావరణాన్ని కలుషితం చేస్తున్నాయి." ఈ కలుషిత పదార్థాలను పీల్చడం వలన ఆరోగ్యానికి హాని కలుగుతుంది. ఒక సర్వే ప్రకారం ఢిల్లీలో రెండున్నర లక్షల మంది స్కూల్ పిల్లలు ఆస్తమాతో బాధపడుతున్నారు. ఇక డస్ట్ ఎలర్జీతో బాధపడేవారి సంఖ్య నానాటికి పెరుగుతుంది. ప్రముఖ గుండె జబ్బుల నిపుణులు చెప్పడం ఏమిటంటే పట్టణాలలో నివసించే రోగుల శ్వాసకోశం బొగ్గులాగా నల్లగా ఉంటుంది.

ఇక రెండో కారణానికి వద్దాము. డీజిల్ ధర తక్కువ అవడం వలన సరుకుల రవాణా రైలు మార్గం కంటె రోడ్డు మార్గం ధ్వారా అధికంగా జరుగుతుంది. కిరోసిన్ రేటు తక్కువ మూలంగా దీనితో డీజల్‌ను కల్తీచేసి వాడుతున్నారు. సరుకుల రవాణా ట్రక్కుల ద్వారా జరగడం కాలుష్యాన్ని కలుగచేస్తున్నాయి. ట్రక్కు డ్రైవర్లలో శ్వాసకోశా నికి సంబంధించిన వ్యాధులు మిగతా వారిలో కంటె 50 శాతం అధికంగా ఉన్నాయి. ఒక్క హైద్రాబాదులోనే ప్రతిరోజూ 500 టన్నులకు పైగా పొగ కాలుష్యంతో జంటనగరాల ప్రజలు గుండె, శ్వాసకోశ, చర్మరోగాలతో బాధపడు తున్నారు. వాహనాల సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ప్రస్తుతం వినియోగిస్తున్న లూజ్‌గా దొరికే టూటి ఆయిల్ అమ్మకాలను ప్రభుత్వం నిషేధించినది. సుప్రీంకోర్టు ప్యాకెట్‌లలో అమ్మే ఆయిల్‌నే వాడాలని రూలు తీసుకొచ్చింది.

ప్రతి లీటరు పెట్రోలుకు కనీసం 20 మి.లీ. టూటీ ఆయిల్ కలపాలని ద్విచక్ర, త్రిచక్ర వాహనాల కంపెనీలు నిర్దేశిస్తున్నాయి. కాని కొందరు లీటరుకు 40 మి.లీ. చొప్పున ఈ ఆయిల్‌ను కలుపుతూ ఉంటారు. దీనిమూలంగా ఎక్కువ శాతంలో కలుషిత పదార్థాలు వాతా వరణంలోకి వదలబడుతున్నాయి. ఈ ఇంధన కాలుష్యం వలన దట్టమైన పొగతో మేఘాలుగా ఏర్పడటం, పచ్చని మొక్కలు మాడిపోవడం, పర్యావరణం కలుషితమవడం జరుగుతుంది.

ఆయిల్ బంకుల నిర్వాహకులు భారీ వాహనాలకు మరమ్మత్తులు నిర్వహించే షెడ్డుల నుండి కలుషిత ఆయిల్‌ను తిరిగి ద్విచక్ర, త్రిచక్ర వాహనదారులకు అమ్ముతారు. సాధారణ గరాటుతో ఫిల్టర్ చేసిన దీన్ని టూటీ ఆయిల్‌గా చెపుతూ బంకుల్లో లూజుగా విక్ర యిస్తున్నారు. వాహనదారులు ప్యాక్ చేసిన ఆయిల్‌ను మాత్రమే కావాలని పట్టుపట్టినపుడు అమ్మకం దారులు ఇలాంటి చర్యలకు పాల్పడటం మానుకొంటారు. వాహనాలను సరిగా సంరక్షించక పోయినా కాలుష్యానికి కారకులవుతాయి. 40 శాతం వరకు విడుదలయ్యే కలుషిత పదార్థాలను సరైన సంరక్షణ ద్వారా తగ్గించవచ్చును. పాత వాహనాలు ఎక్కువ కలుషిత పదార్థాలను వదులుతాయి. ముఖ్యంగా మధ్య తరగతి కుటుంబానికి చెందిన వాహనదారులు 15-20 సంవత్సరాల వరకు అవే వాహనాలను వాడటం వలన ఎక్కువ హాని కలిగిస్తున్నాయి. పదిహేను సంవత్సరాల నుండి వినియోగిస్తున్న వాహనాలను రోడ్లపైకి రానివ్వకూడదని రవాణాశాఖ అధికారులు ఈ మధ్య నిర్ణయం తీసుకొన్నారు.

ఇక నాలుగో కారణం గురించి తెలుసుకుందాము. మన పట్టణ జనాభా 1951లో 62 మిలియన్లు ఉండేది. ఇప్పుడు 217 మిలియన్లకు పెరిగింది. దీనిమూలంగా అపార్ట్‌మెంట్లు, బంగ్లాలు, పట్టణ శివార్ల వరకు అడ్డ దిడ్డంగా పెరిగిపోయినాయి. తద్వారా ఇంటికి, ఉద్యోగం చేసే చోటుకి, చదువుకొనే చోటుకి దూరాభారం పెరగడం వలన రోజూ కొన్నిమైళ్ళు ప్రయాణం చేయవలసి వస్తుంది. పెద్దపెద్ద పట్టణాలైన బొంబాయి, ఢిల్లీ, హైద్రాబాదు లాంటి ప్రదేశాల్లో శివార్లలో నివసించే ఉద్యోగస్తుడు రోజుకు కనీసం 50 - 60 కి.మీ., దూరం ప్రయాణించవలసి వస్తుంది. సరైన పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు సదుపాయం లేకపోవడం వలన ప్రతివాళ్ళు సొంత వాహనాల కొనుగోలుపై మొగ్గు చూపుతున్నారు. ప్రస్తుతం ప్రతి 455 మందిలో ఒకరు సొంత వాహన దారులైవున్నారు. సరియైన రోడ్లు లేకపోవడం, వాహనాల సంఖ్య పెరగడం తద్వారా ట్రాఫిక్ జామ్ తరచు అవ్వడం, ఇంధనం

పూర్తిగ కాలకపోవడం మొదలగు కారణాల వలన కాలుష్య పదార్థాలు ఎక్కువ శాతం గాలిలోకి విడుదల చేయబడుతున్నాయి. ముఖ్యంగా కార్బన్ మోనాక్సైడ్, హైడ్రో కార్బన్స్, సల్ఫర్ డై ఆక్సైడ్, బెంజీన్ లాంటి హానికరమైన పదార్థాలను మనము ట్రాఫిక్‌లో ప్రయాణించేప్పుడు పీలు స్తున్నాము. పరిశోధన మూలంగా తేలిందేమిటంటే ఈ కాలుష్య పదార్థాల మూలముగా ఒక్క ముంబాయిలోనే ఒక లక్షల 90 వేల మంది పిల్లలు ఊపిరితిత్తుల వ్యాధికి గురి అవుతున్నారు. డీజిల్‌తో నడిచే వాహనాలు ఎక్కువ శాతం సల్ఫర్ డైఆక్సైడ్‌ను గాలిలోకి వదులు తున్నాయి. ఒకప్పుడు ట్రక్కులు మాత్రమే డీజిల్‌తో నడిచేవి, ఇప్పుడు కారు, జీపులు కూడా వీటితో నడుస్తున్నాయి.

కలకత్తాలో 42 శాతం ద్విచక్రవాహనాలు, మిగతావి అన్నీ ఆటోరిక్షాలు, టాక్సీలు, బస్సులు, సైకిళ్ళు ఉన్నాయి. ఇవన్నీ నడవ డానికి ఈ పట్టణంలో సరిపోయేంత రోడ్డులేదు. దీనిమూలంగా వాహనాలు చాల నెమ్మదిగా నడుస్తాయి. అపుడు ఇంజను పూర్తి సామర్థ్యంతో ఇంధనాన్ని వినియోగించకుండా కాలుష్యానికి కారకులవు తున్నాయి. అక్కడ గుండె, శ్వాసకోశాలకు సంబంధించిన వ్యాధులతో బాధపడేవారి సంఖ్య పెరిగిపోతుంది. ఒక్కోసారి ఈ కాలుష్యం మృత్యువుకు కూడ దారితీస్తుంది. ప్రపంచ బ్యాంకు సర్వే ప్రకారం మన దేశంలో 40 వేల మంది కాలుష్యం కారణంగా తొందరగా టాటా ఎనర్జీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ అంచనాల ప్రకారం పబ్లిక్ ట్రాన్స్‌పోర్టును పెంచితే 75 శాతం ప్రజలు వీటి సేవలను వినియోగిచుకొంటారు. దీని మూలంగా 25 శాతం కాలుష్యాన్ని నివారించవచ్చు. ప్రయాణికులు బస్సులను ఎక్కువగా వినియోగించుకొంటే దీన్నికొంత వరకు నివారించ వచ్చును. కాని అందుబాటులో ఉన్న బస్సులు 1-2 శాతం మాత్రమే, ద్విచక్ర వాహనాల తయారీ 20 శాతం పెరుగుతుంటే బస్సుల తయారీ కేవలం 3 శాతం మాత్రమే పెరుగుతుంది. కాబట్టి ఇవి కొద్దిశాతం ప్రయాణీకుల అవసరాలను మాత్రమే తీర్చ గలుగుతున్నాయి. ప్రయాణీకులను ఒకేదూరం తీసుకెళ్ళ దానికి బస్సుకంటే కారు 90 రెట్లు ఎక్కువగా కార్బన్ మోనాక్సైడ్‌ను విడుదల చేస్తుంది. అదే ద్విచక్ర వాహనాలైతే 49 శాతం, త్రిచక్ర వాహనాలైతే 60 శాతం ఎక్కువ కార్బన్ మోనాక్సైడ్‌ను విడుదల చేస్తున్నాయి. శ్వాస కోశానికి సంబంధించిన రోగాల నుండి బాధపడే వారి సంఖ్య పట్టణాల్లో ఒకప్పటికంటె ఇపుడు ఎక్కువయ్యారు. కళ్ళు మండటము, కళ్ళ నుండి, ముక్కు నుండి నీరు కారడం, గొంతు ఎండి పోవటము, తరచు తలనొప్పి రావడం, అలసట చెందటం లాంటివి వాహన కాలుష్యం మూలంగా కలుగుతున్నవే. దీనిమూలంగా శరీరంలోని రోగనిరోధక శక్తి తగ్గి, ఒక్కోసారి కేన్సర్ లాంటి ప్రాణాంతకమైన వ్యాధికి దారితీస్తుంది.

విదేశాల్లో ఈ వాహన కాలుష్య నివారణ గురించి కొన్ని చర్యలు తీసుకొంటున్నారు. ముఖ్యంగా ఇంగ్లాండు, ఆస్ట్రియాలో, సిటీ సెంటర్‌లోకి కారును అనుమతించరు. వాషింగ్టన్ డిసిలో కార్లు ప్రయాణించడానికి ప్రత్యేకమైన రోడ్లు ఉన్నాయి. హానోవర్, జర్మనీల్లో కార్లు ప్రయాణించే రోడ్ల సంఖ్య తగ్గించారు కాబట్టి ఎక్కువ రోడ్లలో పాదచారులు, ద్విచక్ర, త్రిచక్ర వాహనదారులకు వీలు కల్పించారు. మెక్సికోలో రద్దీగా ఉన్న రోడ్లలో కార్లు రావాలంటే వాటికి సరిసంఖ్య కాని, బేసి సంఖ్యకాని నెంబరు ఉండాలి. అలాగే తక్కువమంది ప్రయా ణీకులున్న వాహనాలు రద్దీ సమయాల్లో రోడ్లమీదకు రావాలంటే కొంత ఫీజు కట్టాలి.

అదేవిధంగా మనదేశంలో కూడ కొన్ని పద్ధతులు అవలంభించడం మూలంగా ఈ కాలుష్యాన్ని కొంత వరకు నివారించవచ్చు. ఇది నివారించడానికి ప్రభుత్వం చేయాల్సిన పనులు ఏమిటంటే జాతీయ స్థాయిలో వాహన కాలుష్య నివారణ కమీషన్ ను ఏర్పరచడం. దీంట్లో పర్యావరణ రక్షకులు, డాక్టర్లు, స్థాయిలో వాహన కాలుష్య నివారణ కమీషన్‌ను ఏర్పరచడం. దీంట్లో పర్యావరణ రక్షకులు, డాక్టర్లు, నిపుణులు, పారిశ్రామిక వేత్తలు సభ్యులుగా ఉండాలి. కాలుష్య నివారణకు సంబంధించి కొన్ని ప్రామాణికాలు తయారుచేయాలి. సబ్సిడీలను ఎత్తివేసి, అన్నిరకాల వాహనాలపై, ఇంధనంపైన టాక్సువేస్తే కొంతవరకు ఈ కాలుష్యాన్ని తగ్గించవచ్చును. ప్రజలు కూడ సొంత వాహనాల బదులు పబ్లిక్ ట్రాన్స్‌పోర్టును వినియోగించుకోవాలి. ఇంధనం నాణ్యతను కూడ పెంచాలి. కార్లు ఎక్కువగా తిరిగే రద్దీ ప్రదేశాలలో పాదచారులకు, సైకిల్ తొక్కేవాళ్ళకు హాయిగా ప్రయాణించే టట్టు వసతి కల్పించవలెను. రెండుస్ట్రోకుల ఇంజన్ల నాణ్యతనైనా పెంచాలి. లేకపోతే వాటిని పూర్తిగా నిషేధించాలి.

అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో అయితే డీజిల్ వాడే ట్రక్కు తయారీదార్లు ఒక మిలియన్ డాలర్లు ఫైను రూపంలో కట్టడానికి సిద్ధపడ్డారు. ఒక బిలియన్ డాలర్లు వెచ్చించి పర్యావరణాన్ని శుభ్రపరచడానికి అంగీకరించారు. మనదేశంలో కూడ బస్సులు, ట్రక్కులు తప్పించి మిగతా వాహనాలన్నిటినీ డీజల్ వాడితే నిషేధించాలని ప్రఖ్యాత పర్యావరణ సంరక్షక నిపుణులైన అనిల్ అగర్వాల్ అభిప్రాయ పడుతున్నారు. అలాగే అన్ లెడెడ్ పెట్రోలులో ప్రమాదకరమైన బెంజీన్ ఉంది. దీనిమూలంగా బ్లడ్ కాన్సర్ కలిగే అవకాశాలు చాల ఎక్కువగా ఉన్నాయి. దీన్ని కనుక పెట్రోలులో తగ్గించగలిగితే కాలుష్యాన్ని చాల వరకు నివారించగలుగుతాము.

పెట్రోలు బంకులను ప్రభుత్వం బాగా తనిఖీ చేయించాలి. కల్తీ ఉన్నట్టు తెలిస్తే వాటిని మూసివేయాలి. వివిధ స్థానిక ప్రాంతాల్లో ట్రాఫిక్ ఎలా ఉందో, గాలి ఎంతవరకు కలుషితమైందో పరిశోధనలద్వారా కనుగొని, నివారణకు సరైన చర్యలు తీసుకొనవలెను. బాగా పాతబడిన, కాలుష్యకారకులైన వాహనాలను నిషేధించాలి. పబ్లిక్ ట్రాన్స్ పోర్టులోను, సొంత వాహనాలను పూర్తిస్థాయిలో వినియోగించేటట్లు చూడవలెను. ఒక ఇంట్లోనే ప్రతి ఒక్కరికి ఒక్కో వాహనం ఉండే బదులు, ఇద్దరు ముగ్గురు కలిసి ఒకే వాహనాన్ని వినియోగించుకోవలెను. ఇప్పటికే మనదేశంలోని కొన్ని పట్టణ ప్రాంతాలలో వాహనాలను షేర్ చేసుకొనే పద్ధతి మొదలైంది. సొంత వాహనదారులు ఈ విధంగా వాహనాలను పూర్తిస్థాయిలో వినియోగించేట్టయితే కొంతశాతం టాక్సులో రాయితీ కల్పిస్తే ప్రోత్సాహకరంగా ఉండి, అందరూ అదే పద్ధతిని అవలంబిం చేందుకు అవకాశాలున్నాయి. విద్యా, ఉద్యోగ సంస్థలను, నివాస ప్రాంతాలకు దగ్గరగా ఉండేటట్లు ప్రణాళిక ఏర్పాటుచేస్తే, రోజూ చాల కి.మీ. ప్రయాణించే అవసరం ఉండదు. తద్వారా కాలుష్యాన్ని కొంతైనా నివారించగలుగుతాము.

రద్దీ సమయాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయవలసిన అవసరం కూడ ఉంది. స్కూలు సమయాలు, ఆఫీసు సమయాలు, బిజినెస్ సమయాలు వేరువేరుగా ఉన్నట్టయితే కూడ రద్దీ తగ్గుతుంది. వాహనాలు ఆగకుండా తొందరగా నిర్ణీత ప్రదేశాలకు చేరుకోగలుగుతారు. అదే రద్దీ ఎక్కువగా ఉంటే వాహనాల వేగం చాల తక్కువగా ఉండి, ప్రతిరెండు నిమిషాలకు సిగ్నల్ లైట్స్ దగ్గర ఆగిపోయి, దానిమూలంగా ఇంధన సామర్థ్యం తగ్గి, ఎక్కువ కాలుష్య పదార్థాలు గాలిలోకి వదలబడతాయి. అలాగే ట్రాఫిక్ రెగ్యులేషన్స్, రూల్సు ప్రజలు పాటించాల్సిన అవసరం ఉంది. వారి సహకారం లేనిదే కాలుష్యాన్ని నివారించడం సాధ్యంకాదు. ప్రజల్లో కాలుష్యాన్ని గురించిన సామాజిక స్పృహ, చైతన్యం కలిగించాలి. అపుడే వాళ్ళు నాణ్యమైన సాంకేతిక పరిజ్ఞానంతో చేసిన వాహనాలను వాడతారు. ★ ★ ★

మేపులోనే వుంది చేపు - మాగుడు గడ్డి / పాతరగడ్డి (సైలేజ్)

• స్వల్పకాలిక రకాలై, అధిక దిగుబడినిస్తూ, ఎక్కువ పోషక పదార్థాలను కల్గి, మంచి రుచి కల్గినటువంటి పశుగ్రాస వంగడాలకు ఈ రోజున మనకు కొదవలేదు. ప్రతి సీజనుకు అనుకూలమైనటువంటి వంగడాలేగాక, పలుమార్లు కోతకువచ్చే బహువార్షిక పశుగ్రాసాలు కూడ విరివిగా మనకు అందుబాటులో వున్నాయి. జాతీయ వ్యవసాయ కమిటీ సిఫారసు మేరకు 8.3 శాతం వరకు సాగుబడి భూమిలో పశుగ్రాసాలు పండించాల్సిన అవసరం వున్నప్పటికీ, మన రాష్ట్రంలో కేవలం 1.5 శాతం సాగుభూమిలోనే మనం పశుగ్రాసాలను సాగుచేస్తున్నాం. మరోవైపు మనకు వర్షాకాలంలో పశుగ్రాసాలు పుష్కలంగా అందుబాటులో వున్నప్పటికీ, అక్టోబర్, నవంబర్ మరియు మే నుండి జూలై వరకు పశుగ్రాస కొరత ఎంతగానో మనం ఎదుర్కోవల్సి వస్తుంది.

కనుక, సీజనులో అధికంగా అందుబాటులో వున్న పశుగ్రాసాన్ని పాతరవేసి నిల్వచేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది. ఎక్కడైతే, మనం వర్షాధారంగా పశుగ్రాసాలను పండిస్తున్నామో, అక్కడ సైలేజ్ ఆవశ్యకత మరింతగా వుందని చెప్పుటలో ఎలాంటి అతిశయోక్తిలేదు.

మాగుడు గడ్డి / పాతరగడ్డి (సైలేజ్)

పచ్చటి పశుగ్రాసాన్ని గాలి చొరబడని ప్రదేశంలో పాతర వేసుకొని, పోషక పదార్థాలను ఎక్కువగా నష్టపోకుండా నిల్వచేసి, అవసరమైనపుడు పశువులకు ఉపయోగించే పశుగ్రాసాన్ని మాగుడు గడ్డి / పాతరగడ్డి అంటాం.

పాతర వెయ్యడానికి అనువైన పశుగ్రాసాలు

అత్యవసర పిండి పదార్థాలు మరియు ఒక మోస్తరు మాంసకృత్తులు కల్గినటువంటి మొక్కజొన్న, జొన్న, సజ్జ, హైబ్రిడ్ నేపియర్, గినీ, పెరా వంటి పశుగ్రాసాలన్నీ పాతర వెయ్యడానికి ఉపయోగించవచ్చును. ఈ విధంగా తయారైన సైలేజి ఎక్కువ రోజులు నిల్వ వుంటుంది. అలాగే, గుర్రపు డెక్క, చెప్పుతట్టాకు, గుంతకల్లుడు ఆకు, చెట్టింటాకు వంటి కలుపు మొక్కలను గూడా పాతరవేసి సైలేజ్‌గా వాడుకోవచ్చును. ఎండుగడ్డి మరియు పై గ్రాసాలను 1 : 4 నిష్పత్తిలో కలిపి గూడ పాతర వెయ్య వచ్చును. దీనికిగాను, ఒక టన్ను పశుగ్రాసానికి 30 కిలోల చొప్పున మొలాసిస్ ద్రావణాన్ని పిచికారి చేసిన యెడల చిక్కటి పోషక విలువలు గల్గి, మంచి రుచికరమైన సైలేజి తయారవుతుంది.

లెగ్యూమ్ జాతికి చెందిన పశుగ్రాసాలను పాతర వేయుటకు ఉపయోగించరాదు. సాధారణంగా లెగ్యూమ్ జాతి గ్రాసాలు ఎక్కువ తేమ శాతం కల్గి, మాంసకృత్తులు ఎక్కువగాను, పిండి పదార్థాలు స్వల్పంగాను వుండుటవలన సైలేజ్‌కి అంతగా ఉపయోగపడదు. నాణ్యత దెబ్బతినడమేగాక సరైన రుచిగూడా వుండదు.

సైలేజ్ గుంత పరిమాణం ముఖ్యంగా పశువుల సంఖ్య, నేల స్వభావంపై ఆధారపడి వుంటుంది. సైలేజి గుంతలు ముఖ్యంగా మూడు రకాలు.

1. అపార్టుమెంట్ పద్ధతి :

భూమిపై భాగంలో అపార్టుమెంట్‌లాగా వలయాకారంలో కట్టడం నిర్మిస్తారు. సైలేజ్ అవసరాన్నిబట్టి అపార్టుమెంట్ ఎత్తు మరియు వ్యాసాన్ని నిర్ణయించుకోవాలి. ఇది ఖర్చుతోగూడినపని, అయితే సైలేజ్ నష్టం చాల తక్కువగా ఉంటుంది.

2. గుంత / కాల్వ పద్ధతి :

ఎక్కువగా వాడుకలో వున్న పద్ధతి. ఖర్చుపై పద్ధతికంటే తక్కువగా ఉంటుంది. గుంత కాల్వను రాళ్ళతోగానీ లేదా అలాగే కచ్చాగా నిర్మించుకోవచ్చును. కచ్చాగా నిర్మించిన పక్షంలో గుంత / కాల్వ అడుగు భాగమును ఇటుకలతో ఫ్లోరింగ్ చేయవలెను.

3. బంకర్ పద్ధతి :

భూ పైభాగాన యిరువైపుల 2 - 2 - 5 మీటర్ల ఎత్తున గోడలు కట్టి, పశుగ్రాసాన్ని రెండు గోడల మధ్యన పాతర వేస్తారు. తేలికపాటి నేలలలో మరియు గరప నేలలో ఈ పద్ధతిని పాటించ వచ్చును.

గుంత పరిమాణం నిర్ణయించుటకు సూత్రం :

ఉదాహరణకు, రైతు దగ్గర రెండు పాడి పశువులుంటే వేసవి కాలంలో నాలుగు నెలలకు సరిపోవు విధంగా సైలేజ్ తయారు చేసుకొనుటకు గాను ఎంత సైలేజ్ అవసరమవుతుందో మనం కనుక్కోవాలి. మామూలుగా రోజుకు ఒక పశువుకుగాను 20 కిలోల సైలేజ్ యివ్వవల్సి వుంటుంది. కనుక, మొత్తం 120 రోజులకు అవసరమైనటు వంటి సైలేజ్ 4800 కిలోలు (2 పశువులు × 20 కిలోలు సైలేజ్ × 120 రోజులు) ఈ సైలేజ్‌ని తయారు చేసుకోవడానికి కావల్సిన పశుగ్రాసం 7200 కిలోలు (4800 × $^3/_2$) ఒక ఘనపుటడుగులో 22-23 కిలోల పశుగ్రాసాన్ని పాతర వేయవచ్చును. కాబట్టి, దాదాపు 320 ఘనపుటడుగుల గుంత అవసరం. దీనికిగాను 10 అడుగుల పొడవు, 8 అడుగుల వెడల్పు మరియు 4 అడుగుల లోతు గుంత అవసరమవుతుంది.

మాగుడు / పాతర గడ్డి (సైలేజ్)ని తయారుచేసే విధానం :

★ పశుగ్రాసాన్ని పాతరవేసే గుంతలో పగుళ్ళు లేకుండా

గత సంచికలో ప్రచురించిన "పచ్చగడ్డిలేనిదే పాడి ఎప్పుడూ లాభసాటికాదు" అను వ్యాసములో రచయితల పేర్లు ప్రింటు చేసియుండలేదు. పొరపాటు దొర్లినందుకు చింతిస్తున్నాము. ఆ వ్యాసకర్తలపేర్లు డా॥ ఈదర నారాయణ, డా॥ కాకాని బాబూరావు - పశు పరిశోధనా కేంద్రం, లాం ఫారం, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయమువారైయున్నారు.

చూడాలి. కచ్చా గుంతలలో వరిగడ్డిని అడుగు భాగాన మరియు ప్రక్కల గూడ అరడుగు మందంగా వేసుకోవాలి.

★ గాలి ఏమాత్రం చొరబడగూడదు.

★ వర్షపు నీరు, మురుగు నీరు గుంతలో చేరకుండా చూడాలి.

★ జొన్న, మొక్కజొన్న, సజ్జ పైర్లను పాలకంకివున్న సమయంలోను, పశుగ్రాసాలను పూతకు వచ్చే సమయంలోను పాతర వేయడానికి ఉపయోగించాలి.

(30 - 35 శాతం గ్రాసంలో ఘన పదార్థం వుండేటట్లు చూసుకోవాలి.

★ గుంతను గ్రాసంతో నిలపేటపుడు పొడుగ్గా పరవాలి. గ్రాసాన్ని పొరలు, పొరలుగా క్రమపద్ధతిలో నింపాలి. లేని యెడల గ్రాసాన్ని 1, 2 సెం. మీ ముక్కలు ముక్కలుగా నరికి గుంతలో వేయవలెను. దాన్ని కాళ్ళతో, లేదా పశువులతో లేదా ట్రాక్టరుతో తొక్కించాలి. లేని పక్షంలో పిండి పదార్థాలు కార్బన్‌డైఆక్సైడ్ రూపంలో వృధా అవుతాయి.

★ గుంతను 3 - 4 రోజుల లోపు లోనే నింపవలెను.

★ డోమ్‌లాగ గుంత పై భాగాన్ని 2 - 3 అడుగుల ఎత్తు వరకు నింపవచ్చును. ఈ ఆకృతిలో వున్న యెడల వర్షపు నీరు చొరబడదు.

★ డోమ్ భాగం మొత్తాన్ని పలుచటి పాలిథీన్ పట్టాతో కప్పాలి.

★ వారం రోజుల తర్వాత గుంతపై పాలిథీన్ పట్టాను తీసి మరల అణిగిపోయి గుంతను గట్టిగా నింపాలి. పొరలలో గాలి లేకుండా జాగ్రత్తగా వహించవలెను. పాలిథీన్ పట్టాను మరల కప్పాలి. లేని పక్షంలో పూర్తిగా వరి గడ్డితో కప్పాలి. దానిపైన ఒక అరడుగు మందం వుండేటట్లు తడి మట్టితో అలకాలి. పై భాగాన్ని పేడతో అలకాలి. ఈ విధంగా చేసిన యెడల వాతావరణంలోని నత్రజని గుంతలోకి చొరబడదు. నత్రజని చొరబడిన యెడల మాగుడు సరిగా వుండదు.

★ 2 - 3 నెలల వ్యవధిలో పశుగ్రాసం బాగా మాగా సైలేజ్ / మాగుడు గడ్డి / పాతరగడ్డిగా తయారవుతుంది. దీనిని 2 - 3 సంవత్సరముల వరకు చెడిపోకుండా నిల్వ వుంచవచ్చును.

గుంత నుండి సైలేజిను తీయు విధానం :

★ గాలి సూర్యరశ్మి సైలేజ్‌లు తగలకుండా చూడాలి. లేనియెడల ఎక్కువ రోజులు నిల్వ వుండదు.

★ కొద్ది కొద్దిగా పొరలు నుండి తీసుకోవాలి. సైలేజ్ గుంట తెరచిన తర్వాత నెల రోజుల లోపులోనేవాడుకోవల్సి వుంటుంది. లేనియెడల ఆరిపోయి బూజుపట్టి చెడిపోతుంది. కనుక మొత్తం కప్పును ఒక్కసారిగా తీయరాదు.

★ బూజుపట్టిన మాగుడు గడ్డిని ఉపయోగించరాదు.

సైలేజ్ వాడు విధానం :

ప్రతి ఆవుకు రోజుకు 20 కిలోల సైలేజ్ యివ్వవచ్చును. ఇది 35 కిలోల పచ్చిగడ్డితో సమానం పాలిచ్చే పశువులకు పాటు పితికిన తర్వాతనే సైలేజియివ్వాలి. రెండు భాగాల సైలేజ్‌ను, ఒక భాగం పశుగ్రాసం, ఒక భాగం ఎండు గడ్డితో కలిపి వేయవలెను.


పశుపోషణ లాభదాయకంగా ఉండాలంటే రైతులు పాటించవలసిన సూచనలు

- డా॥ చక్రవర్తి, మండల పశువైద్యాధికారి, కారంచేడు.

1. అధిక పాలసారగల మేలుజాతి పశువులను ఎంపిక చేసుకోవాలి. ముర్రాజాతి గేదెలు లాభదాయకంగా ఉంటాయి. 2. పచ్చిమేత సొంతభూమిలో సాగు చేసుకుని పశువులకు మేపినట్లయితే దాణాఖర్చులు, పాల ఉత్పత్తి ఖర్చులు తగ్గుతాయి. ఒక ఎకరంలో వేసిన పచ్చిగడ్డి నాలుగు పశువులకు సంవత్సరం పొడవునా సరిపోతుంది. పచ్చిగడ్డి అధికంగా ఉన్న సమయంలో దానిని ఎండబెట్టి నిలువచేసుకోవాలి. 3. అవకాశం వుంటే ప్రతి పశువుకు 15 - 20 కిలోల పచ్చిగడ్డి, 5 కిలోల ఎండుగడ్డి ఇవ్వాలి. దాణా సహజ మేపు కింద ఒక కిలో, రెండు లీటర్లకు మించిన పాలకు ప్రతి లీటరుకు 400 గ్రాముల చొప్పున పాడిపశువుకు ఇవ్వాలి. 4. ఎదలో వున్న గేదెను గుర్తించి సకాలంలో కృత్రిమ గర్భోత్పత్తి చేయించాలి. గేదెలు 3 నుండి 4 సంవత్సరాల లోపు మొదటి ఈత ఈనాలి. పశువులు ప్రతి 18 నుండి 21 రోజులకు ఒకసారి ఎదకు వస్తాయి. ఉదయం ఎదకు వస్తే సాయంకాలం కృత్రిమ గర్భోత్పత్తి చేయించాలి. అలానే పశువు సాయంకాలం ఎదకు వస్తే మరుసటి రోజు ఉదయం కృత్రిమ గర్భోత్పత్తి చేయించాలి. 5 ఈతకు ఈతకు మధ్య 12 నుండి 14 మాసాలు నిండ కుండా చూసుకోవాలి. అదే పశువు ఈనిన తరువాత 60 నుండి 90 రోజుల లోపు కట్టించాలి. కృత్రిమ గర్భోత్పత్తి చేయించిన తరువాత పశువు రెండుసార్లకన్నా ఎక్కువ తిరిగి ఎదకు వచ్చినట్లయితే గర్భకోశ వ్యాధులకు పశువైద్యునిచే చికిత్స చేయించాలి. పశువు కట్టించిన 3వ నెల తరువాత గర్భనిర్ధారణ పరీక్ష చేయించాలి. 6. చూడి పశువులకు చివరి 3 నెలలలో ఒక కిలో దాణా అదనంగా ఇవ్వాలి. ఇందువలన ఆరోగ్యవంతమైన దూడ పుట్టడమే కాకుండా, పాల ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది. 7. దూడలకు పుట్టిన గంటలోపు జున్నుపాలు త్రాగించాలి. బొడ్డు కత్తిరించి టింక్చర్ అయోడిన్ అద్దాలి. 7వ రోజు, 15వ రోజు తరువాత ప్రతినెలకు ఒకసారి చొప్పున 6వ నెల వరకు ఏలికపాముల నివారణ మందు త్రాగించాలి. రెండవ నెలలో గాలికుంటు వ్యాధి టీకాలు, 6వ నెలలో గొంతువాపు వ్యాధి టీకాలు వేయించాలి. దూడలలో మిన్నల్లుల నివారణకు ఒక లీటరు నీటికి 4 మిల్లీ లీటర్ల బ్యుటాక్సు ద్రావణాన్ని కలిపి దానితో దూడను కడగాలి. 8. పశువులకు పొదుగు వాపు వ్యాధి సోకినట్లయితే రైతులు ఆర్థికంగా నష్టపోతారు. అతి తక్కువ ధరకు లభించే పొటాషియం పర్మాంగనేటును కొద్దిగా నీటిలో కలిపి, పాలుతీసిన తరువాత పొదుగు కడిగినట్లయితే పొదుగువాపు వ్యాధి వచ్చే అవకాశం వుండదు. 9. పశువులు ఈనిన తరువాత రెండు నుండి నాలుగు నెలల్లో అధికంగా పాలు ఇస్తాయి. పాల ఉత్పత్తి తగ్గినట్లయితే పశువైద్యుని సంప్రదించి కాల్షియం లోప నివారణ చికిత్స చేయించాలి. మేలుజాతి పశువులకు చూడికాలంలో సరైన పోషణ లేనట్లయితే పాలజ్వరం వచ్చే అవకాశం ఉంటుంది. వెంటనే పశువైద్యుని సంప్రదించి చికిత్స చేయించాలి. 10. నాలుగు లేక ఐదు పశువులను పోషించే రైతులు దాణాను తామే స్వంతంగా తయారు చేసుకోవచ్చును. 40 కిలోల జొన్నలు / మొక్కజొన్నలు / సజ్జలు, 32 కిలోల తవుడు, 25 కిలోల వేరుశనగ చెక్క, 3 కిలోల ఖనిజ లవణ మిశ్రమం కలిపి 100 కిలోల దాణా తయారు చేసుకోవచ్చును. 11. అధిక పాల ఉత్పత్తికి, దూడలలో చక్కని ఎదుగుదలకు ఖనిజలవణ మిశ్రమాన్ని తప్పకుండా ఇవ్వాలి. పాడి పశువులకు రోజుకు 60 గ్రాములు, చూడి పశువులకు 30 గ్రాములు, పద్దకు 20 గ్రాములు చొప్పున ఖనిజలవణ మిశ్రమం (మినరల్ మిక్చర్) ఇవ్వాలి. 12. పశువుల కొట్టాలను పరిశుభ్రంగా వుంచాలి. 15 రోజులకు ఒకసారి కొట్టంలో పాడి సున్నం కొద్దికొద్దిగా చల్లాలి. పై సూచనలు పాటించినట్లయితే పాడి పశువుల పోషణ లాభదాయకంగా వుంటుంది. ★ ★ ★

గ్రామస్వరాజ్య మాసపత్రికకు ప్రోత్సాహకముగా సాంవత్సరిక విరాళములు ఇచ్చిన దాతలు


డా॥ కాసరనేని సదాశివరావు, గుంటూరు - మాజీ ఎం.ఎల్.ఎ.	1116
మాన్యశ్రీ వై.వి. కృష్ణారావు, మాజీ పార్లమెంటు సభ్యులు అఖిలభారత రైతు నాయకులు	1000
డా॥ రాయపాటి శ్రీనివాస్, మాజీ ఛైర్మన్, జిల్లా పరిషత్, గుంటూరు	10000
మాన్యశ్రీ సింగు రమేష్, పేరేచర్ల	10000
మాన్యశ్రీ పాములపాటి శ్రీనివాసరావు, పేరేచర్ల యం.పి.టి.సి. సభ్యులు	8000
మాన్యశ్రీ సుంకర సత్యనారాయణ, పాణుకుమాడు మాజీ ఛైర్మన్, కృష్ణా జిల్లా పరిషత్	1116
మాన్యశ్రీ చిగురుపాటి కృష్ణారావు, గొల్లపూడి (2004)	2000
మాన్యశ్రీ చిగురుపాటి కృష్ణారావు, గొల్లపూడి (2005)	20,000
విద్వాన్ శ్రీ గోగినేని కనకయ్య, తాడికొండ తాడికొండ విద్యాసంస్థల వ్యవస్థాపకుడు	2000
మాన్యశ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు, ఉయ్యూరు మాజీ వ్యవసాయ శాఖామాత్యులు	2000
మాన్యశ్రీ కన్నెగంటి పాపారావు, బెంగుళూరు	1116
మాన్యశ్రీ రామినేని వెంకయ్యచౌదరి, మాజీ సర్పంచ్, గోళ్ళమూడిపాడు	2500
శ్రీ చుక్కపల్లి కోదండరామయ్య	2000
మాన్యశ్రీ దావులూరి సోమశేఖరరావు, తెనాలి చైర్మన్, కాకతీయ అర్బన్ బ్యాంకు	1116



మాన్యశ్రీ గద్దం రాంబాబు, పేరేచర్ల మాజీ సర్పంచ్	2000
మాన్యశ్రీ రావిళ్ళ రవీంద్రబాబు, పేరేచర్ల	6000
మాన్యశ్రీ తరిగోపుల ప్రసాదరావు, పేరేచర్ల ప్రధానోపాధ్యాయుడు, జడ్.పి.హెచ్.యస్	2000
మాన్యశ్రీ మదమంచి నాగేశ్వరరావు, పేరేచర్ల ప్రధానోపాధ్యాయుడు, యం.పి.ఇ.యస్.	1116
మాన్యశ్రీ చేబ్రోలు నాగేశ్వరరావు, పేరేచర్ల	1500
మాన్యశ్రీ అయినంపూడి చలపతిరావు, పారిశ్రామికవేత్త	2000
మాన్యశ్రీ మద్దిరాల భాస్కరరావు, పేరేచర్ల	1116
మాన్యశ్రీ గూడవల్లి సాంబశివరావు, గుంటూరు	2000
మాన్యశ్రీ నందిపాటి అంకమ్మరావు, పేరేచర్ల	1516
మాన్యశ్రీ బచ్చు జగన్నాథగుప్తా, పేరేచర్ల	3000
మాన్యశ్రీ సకలా సుబ్రహ్మణ్యం గుప్తా, పేరేచర్ల	3000
మాన్యశ్రీ అంచే వెంకటేశ్వర్లు, ఈమని, రిటైర్డ్ హెడ్మాస్టర్	1000
మాన్యశ్రీ గుత్తికొండ సాంబశివరావు, ఉప సర్పంచ్ జంగంగుంట్లపాలెం గ్రామపంచాయితి, పొట్లపాడు	1116
మాన్య శ్రీ పాములపాటి అంకమ్మరావు, పేరేచర్ల	Cell phone
శ్రీ ఆర్.వి. ప్రసాదరావు	1116

నెలవారీ చందాదారులు

మాన్యశ్రీ సూరపనేని శ్రీరామచంద్రమూర్తి	500



RNI. No. APTEL/2003/11562 POSTAL REGD. NO. AP/VJ/GTR/50/2004


భారత గ్రామీణ సాంఘిక, ఆర్థిక అభివృద్ధికి కృషిచేయుచున్న

గ్రామ స్వరాజ్య మాసపత్రిక అభివృద్ధిని కాంక్షిస్తూ...

మా శ్రేయోభిలాషులకు, ఖాతాదారులకు, మిత్రులకు శ్రీ పార్థివనామ సంవత్సర శుభాకాంక్షలు







వ్యవస్థాపకులు :
నిమ్మగడ్డ రంగారావు

గత 50 సంవత్సరములుగా నిజాయితీగా, నాణ్యతలోగాని పరిమాణములోగాని లోటులేని విధముగా సరుకు సప్లయి చేయుచున్న సంస్థ

శ్రీ హనుమాన్ లారీ సర్వీస్

ఓవర్ బ్రిడ్జివద్ద, డొంక సెంటర్, పేరేచర్ల

1 1/2 మెటల్, 3/4", 1/2", చిప్స్

బేబి చిప్స్, డస్ట్, గ్రావెలు సప్లయి చేయబడును.

సంప్రదించవలెను :
నిమ్మగడ్డ ప్రసాద్

క్రషర్ : 0863-2290853
సెల్ : 98493 01733

Edited, Printed, Published & Owned by Byrapaneni Suryanarayana, Perecherla - 522 009, Cell : 9441077402, Ph : 0863-2290021.
Printed at Arunodaya Note Books Manufacturers Pvt. Ltd., Guntur - 522 004.

మనము ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	KLVA102M218
పుస్తకం పేరు	గ్రామస్వరాజ్య
తారీఖు	07 February 2025
ముందు అట్ట	Yes
వెనుక అట్ట	Yes
మొత్తం పేజీలు	21
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	NO
లేని పేజీలు	NO
తయారు చేసినది	Priyanka
పేజీలు విడదీసినది	Priyanka
స్కాన్ చేసినది	Thasin
పరీక్ష చేసినది	LAKSHMI
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	Good